నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం మార్చి 18, 2025 www.navatelangana.com



నిర్లక్ష్యంగా సర్జరీ చేసిన వైద్యులను సస్పెండ్ చేయాలి

- వెన్నెల కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం ఇవ్వాలి
- ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

సీకేఎం ఆసుపత్రికి కాన్పు కోసం వచ్చిన ఈర్ల వెన్నెలకు నిర్లక్ష్యంగా సర్జరీ చేసిన వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్లక్ష్యంగా సర్జరీ చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీకేఎం ఆసుపత్రి ఎదుట భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కు చెందిన ఈర్ల వెన్నెల అనే యువతీ ఈనెల 11న సీకేఎం ఆసుపత్రిలో మగ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు. ఆసుపత్రిలో సర్జరీ చేసే క్రమంలో అక్కడి వైద్యులు ఆమె పొట్టలో ప్యాడ్ (దూది) ఉంచి అలాగే కుట్లు వేసి ఇంటికి పంపించారన్నారు. ఈ క్రమంలో ఇంటికి వెళ్లిన వెన్నెల మలమూత్రాలు వెళ్లలేక సుమారు మూడు రోజులపాటు తీవ్ర ఇబ్బందులు పడి ప్రాణాపాయస్థితికి వెళ్లిందన్నారు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆమెను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి ఆరు శాతం ఉండవలసిన ఇన్ఫెక్షన్ 66 శాతానికి పెరిగిందని చెప్పినట్లు తెలిపారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన వెన్నెలకు నిర్లక్ష్యంగా వైద్యం చేసిన సంబంధిత వైద్యులను వెంటనే సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి రూ. 5లక్షల పరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. వెన్నెలకు అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలన్నారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి వెన్నెలకు నిర్లక్ష్యంగా సర్జరీ చేసిన వైద్యులను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గతంలో ఇదే హాస్పటల్ లో ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన కరిష్మా అనే మహిళ కాన్పు కోసం వచ్చి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మరణించిన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. సీకేఎం ఆస్పత్రిపై స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ దృష్టి సారించి సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకునేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. అనంతరం సీకేఎం హాస్పిటల్ ఆర్ఎంవో ముంశీ, సూపరింటెండెంట్ షర్మిలను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు టి.భవాని, ఎండి బేగం జిల్లా సహాయ కార్యదర్శులు బి.సంగీత, ఎ.వాణి జిల్లా కమిటీ సభ్యులు మైదం వినోద, ఎస్కే.హసీనా ఎన్టీఆర్ నగర్‌కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-నర్సంపేట



సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను కూల్చివేసి, అక్రమ నిర్మాణం చేస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల, పట్టణ కార్యదర్శి జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్‌లు డిమాండ్ చేశారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేదవారికి ఒక న్యాయంగా ధనవంతులకు మరోలా మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిరుపేద కుటుంబాలు స్థలం కొనుగోలు చేసి నివాసం ఉండడానికి ఇల్లు నిర్మించుకోడానికి అనేక రకాల అనుమతులు అడుగుతున్నా అధికారులకు అక్రమ నిర్మాణాలు కానరాకపోవడం శోచనీయమన్నారు. అనుమతులు లేవని ఇండ్లను రెవెన్యూ మున్సిపాలిటీ అధికారులు కూల్చివేసిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. ఏకంగా ప్రభుత్వ భూమి 121 సర్వే నంబర్ లో ఓ ఉన్నత ప్రభుత్వ ఉద్యోగి వ్యక్తి రాత్రికి రాత్రి బోరు వేసి పిల్లర్స్ నిర్మిస్తే, అక్రమ నిర్మాణం చేస్తుండగా అధికారులు నిలుపుదల చేశారని, అయినా భూ కబ్జాదారులు అక్రమ నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. పేదోడు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే ఆగమేఘాలమీద రెవెన్యూ అధికారులు వచ్చి పేదోళ్లపై కేసులు పెట్టే రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవడం ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సొంత భవనాలు నిర్మాణాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయన్నారు. అనేక మంది నిలువ నీడ లేని పేదలు ఉన్నారని తెలిపారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు జగన్నాధం కార్తీక్, ఐటిపాముల వెంకన్న, దాసరి నరేష్, జాటోతు వీరన్న, పసునూరి మహేష్, రమేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలి

- నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా కమిషనర్ డాక్టర్. అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ బాలాజీ నగర్, ఖాజీపేట విష్ణుపురి సోమిడిలో గల ఈ ఎస్ఎల్ఆర్‌ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం సోమిడి రోడ్డులో వాటర్ సప్లై సరఫరా తీరును పరిశీలించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్, విజయ, రజాలే, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, ఈఈలు మహిందర్, మాధవీ, లత, డీఈలు సారంగం, కార్తీక్ రెడ్డి, ఏఈ సరిత తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని జమాల్‌పురంలో సోమవారం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పర్వతగిరి మండలంలో ఎంపిక చేయబడిన జమాల్ పురంలో గ్రామంలో సోమవారం మరికొన్ని ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు జున్ను కనుకయ్య యాదవ్, ం ఇందిరమ్మ కమిటీ సభ్యులు భైరబోయిన సదయ్య, కారింగుల కిషన్, గోదారి నరేష్, జిల్లా హరీష్, గోదారి రాజు, బండి సాయిలు, గోదారి యాకయ్య, అడ్డూరి సోమయ్య, కారింగుల శ్రీనివాస్, జిల్లా రాజు, గోదారి సంపత్, కొల్లూరి సమ్మయ్య, అలువాల స్వామి, ల్యాదెల్ల హేమంత్, కారింగుల ప్రభాకర్, సింగం రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలలో మంచినీటి సమస్యను తీర్చాలి

- సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని పలు కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి ఎండి బషీర్ కోరారు. సోమవారం 13వ డివిజన్ ఎంహెచ్ నగర్‌లో జరిగిన ఇంటింటి సర్వేలో బషీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంహెచ్‌నగర్‌లో తీవ్రమైన మంచినీటి సమస్య నెలకొని మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. రేషన్ కార్డులు, ఉపాధి హామీ పథకం, జాబ్ కార్డులు లేని వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని, ఇట్టి సమస్యను ప్రభుత్వమే పరిష్కరించాలన్నారు. నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు మార్చి నెల మొత్తం సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యలను వెలికి తీసి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లపల్లి స్వామి, స్వరూప, రేణుక, రమణమ్మ, రెహమాన్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

'దేవాదుల' మూడో ప్యాకేజీ
ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం

నేడు ఆస్ట్రియా ఇంజనీర్ల బృందం రాక
రూ.270 కోట్ల అదనపు భారం
రేపు మంత్రి ఉత్తమ్ రాక..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



జె.చొక్కారావు దేవాదుల ప్రాజెక్టు మూడో దశలో మూడో ప్యాకేజీలో పంప్‌హౌజ్ ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. వారం రోజుల క్రితం నీటిపారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్ దేవన్నపేట పంప్‌హౌజ్ పనులను స్వయంగా సందర్శించి పరిశీలించారు. బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దేవన్నపేట పంప్‌హౌజ్‌ను ప్రారంభించడానికి రానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. మూడో ప్యాకేజీ పనులను 2008లో రూ.1,410 కోట్లతో పనులను ప్రారంభించారు. మూడో దశలో సలివాగులో టన్నెల్ పనుల్లో ప్రమాదం సంభవించిన క్రమంలో కొన్నేళ్లపాటు పనులు నిలిచిపోయాయి. 2016 వరకు పనులు నిలిచిపోయాయి. మూడో ప్యాకేజీలో దేవన్నపేటలోని పంప్‌హౌజ్ నిర్మాణం 145 మీటర్ల అత్యంత లోతైన పంప్‌హౌజ్ కావడం గమనార్హం. ఈప్యాకేజీలో రామప్ప నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వరకు 49.06 కిలోమీటర్ల మేరకు టన్నెల్‌లో మూడు పైప్‌లైన్‌లతో గోదావరి జలాలను తరలిస్తున్నారు. దేవన్నపేట పంప్‌హౌజ్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వరకు 6.86 కిలోమీటర్ల మేరకు టన్నెల్ నిర్మాణం చేశారు. దేవన్నపేట పంప్‌హౌజ్‌లో 3 మోటర్లను అమర్చారు. ఈపంప్‌హౌజ్‌ను ప్రారంభిస్తే 49.6 క్యూమెక్స్ గోదావరి జలాలను తరలించి వేగంగా ధర్మసాగర్ రిజర్వాయర్‌ను నింపడానికి అవకాశముంది.

మూడేళ్ల జాప్యంతో రూ.270 కోట్ల భారం

దేవన్నపేట పంప్‌హౌజ్ నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగింది. 2008లో పనులు ప్రారంభం కాగా మూడో దశలో భాగంగా సలివాగు టన్నెల్ పనుల్లో ప్రమాదం సంభవించి కార్మికులు మృత్యువాత పడడంతో పనులు 2016 వరకు నిలిచిపోయాయి. సుమారు 9 ఏండ్ల విరామం తరువాత పనులు 2017లో మళ్లీ ప్రారంభమయ్యాయి. పనుల జాప్యంతో అంచనా వ్యయం రూ.270 కోట్లు అదనంగా పెరిగింది. తొలుత 3వ ప్యాకేజీ పనులకు రూ.1,410 కోట్లు మంజూరు కాగా, ఇప్పుడు రూ.1,680 కోట్ల అంచనా వ్యయానికి పెరిగింది.

ఆస్ట్రియా 'ఆన్‌డ్రిట్జ్' కంపెనీ ఇంజనీర్ల రాక

దేవన్నపేట పంప్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన మూడు మోటర్లను రన్ చేయడానికి ఆస్ట్రియా దేశానికి చెందిన 'ఆన్‌డ్రిట్జ్' కంపెనీకి చెందిన ఇంజనీర్ల బృందం మంగళవారం రానుంది. ఈ బృందం మోటర్లను విజయవంతంగా రన్ చేస్తే ప్రారంభోత్సవ పనులను ముమ్మరం చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఒక్కో మోటర్‌తో 16.56 క్యూమెక్స్ గోదావరి జలాలను ఎత్తి పోయనున్నాయి.

19న మంత్రి ఉత్తమ్ రాక..

దేవన్నపేట పంప్‌హౌజ్‌ను ప్రారంభించడానికి రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈనెల 19వ తేదీన రానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు దేవాదుల ప్రాజెక్టు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గత శనివారం నీటిపారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ స్వయంగా దేవన్నపేట పంప్‌హౌజ్‌ను సందర్శించి పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆస్ట్రియా 'ఆన్‌డ్రిట్జ్' కంపెనీ ఇంజనీరింగ్ బృందం మోటర్లను విజయవంతంగా రన్ చేస్తే మంత్రి ప్రారంభోత్సవానికి ఈనెల 19న వచ్చే అవకాశముంది. దేవన్నపేట పంప్‌హౌజ్ సక్రమంగా పనిచేస్తే ధర్మసాగర్ రిజర్వాయర్‌ను గోదావరి జలాలను త్వరితగతిన నింపే అవకాశముంటుంది.

సోమేశ్వర్‌రావు మృతి పట్ల మాజీ మంత్రి ఎర్రబెల్లి భావోద్వేగం



నవతెలంగాణ-ఐనవోలు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అప్తమిత్రుడు బోయినపల్లి సోమేశ్వరరావు అకాల మరణం పట్ల ఆయన తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. వర్ధన్నపేట మండలం పంథిని గ్రామ మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర్‌రావు అనారోగ్యంతో సోమవారం అకాల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి సోమేశ్వర్‌రావు స్వగ్రామం పంథినిలోని వారి ఇంటికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమేశ్వర్‌రావు స్నేహబంధాన్ని గుర్తు చేసుకుని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈసందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ మండల, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాసుల రవికుమార్ శోభారాణి దంపతులకు బెస్ట్ చైల్డ్ వెల్ఫేర్ ఇనిషియేటివ్ అవార్డు ప్రధానం



నవతెలంగాణ-నర్సంపేట

ప్రతిష్టాత్మకమైన సౌత్ ఇండియా సీఎస్ఆర్ సమ్మిట్ - బెస్ట్ చైల్డ్ వెల్ఫేర్ ఇనిషియేటివ్ అవార్డును కాసుల రవికుమార్, శోభారాణి దంపతులు అందుకున్నారు. దక్షిణ భారతదేశంలోనే మొదటి సారిగా నిర్వహించిన సీఎస్ఆర్ సమ్మిట్ కాన్ఫరెన్స్‌లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందిస్తున్న సేవలకు, గ్రంథాలయాల అభివృద్ధికై చేస్తున్న కృషికి గాను వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన కాసుల రవికుమార్, శోభారాణి దంపతులకు ప్రతిష్టాత్మకమైన 'బెస్ట్ చైల్డ్ ఇనిషియేటివ్' అవార్డును దక్కించుకున్నారు. ఈఅవార్డును మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి అందజేశారు. చదువును ఒక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తున్న ఈదంపతుల కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కాసుల రవికుమార్ శోభారాణి దంపతులు మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో వికాసం, అభివృద్ధి ఉంటాయని, నాణ్యమైన విద్య వ్యాప్తికై భవిష్యత్తులో మరింతగా కష్టపడి పనిచేయడానికి ఈగుర్తింపు ప్రోత్సాహాన్ని ఇస్తుందని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈచదువుల యజ్ఞంలో సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ రామచంద్రు, సినీనటి, చేనేత అంబాసిడర్ పూనమ్ కౌర్, డాక్టర్ అర్చన మంత్రి, హక్కుల కార్యకర్త వైజయంతి వసంత మొగ్లి, ప్రధాన నిర్వహకుడు వినీల్ రెడ్డి, ఎన్నో ప్రఖ్యాత కంపెనీల అధినేతలు, 500కు పైగా సామాజిక కార్యకర్తలు, సామాజిక బాధ్యత ప్రాధాన్యతను తెలియజేస్తూ వక్తలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

పంట పొలాల దారి పట్టిన అధికారులు

-సాగునీరు అందించేందుకు కృషి
-నవతెలంగాణ కథనానికి స్పందన
-నవతెలంగాణ దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

నవతెలంగాణ-ఖానాపురం



నవతెలంగాణ ఎఫెక్ట్

మండలంలో పంట సాగుకు పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్న పంటలు ఎండిపోతున్నాయని నవతెలంగాణ దినపత్రికలో సోమవారం ప్రచురింపబడిన. 'తలాపునే పాకాల సరస్సు.. సాగునీరు అందక పొలాలకు బీటలు' అనే శీర్షికకు జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఇరిగేషన్ అధికారులతో పాటు వ్యవసాయ అధికారులను పంట సాగునీటి పారకాలను పరిశీలించాలని ఆదేశించారు. అడుగులు వేసిన మండల స్థాయి వ్యవసాయ అధికారులు రెవెన్యూ గ్రామాలలోని రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సాగునీటి నిల్వలను, సాగు నీటి సరఫరా వివరాలను రైతులకు అందించారు. దానితో పాటు సోమవారం పంట పొలాలను ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.. సాగునీరు అందక ఎండిపోతున్న రైతుల పంట పొలాలకు సాగునీరు అందే విధంగా కృషి చేశారు. రైతులు అధైర్య పడవద్దని పాకాల సరస్సులో సాగునీరు సరిపడా ఉందని చివరి ఆయకట్టు పొలాలకు సైతం సాగునీరు అందిస్తామని రైతులకు సూచించారు. అనివార్య కారణాల వలన సమస్యలు ఏర్పడితే స్థానిక వ్యవసాయ అధికారులకు, సాగు నీటిపారుదల అధికారులకు తెలియజేయాలని తెలిపారు.

అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా శివకుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ సబ్ స్టేషన్‌కు అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ గా సోమవారం ఎం.శివకుమార్ బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈయన ఆత్మకూరు మండలంలో సబ్ ఇంజనీర్‌గా పనిచేసి పదోన్నతిపై ఇక్కడకు వచ్చినట్లు పర్వతగిరి ఏడీఈ తిరుపతినాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వర్ధన్నపేట ఆసుపత్రిలో..
తాగునీరు, రోగుల ఇబ్బందులపై ఆరా

'నవతెలంగాణ' కథనంతో స్పందించిన జిల్లా అధికారులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



నవతెలంగాణ ఎఫెక్ట్

వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో ఆదివారం అందుబాటులో లేని వైద్యులు తాగునీరు కరువు రోగుల ఇబ్బందులపై సోమవారం రోజున నవ తెలంగాణలో "ఏరియా ఆసుపత్రిలో తాగునీరు కరువు" అనే శీర్షిక ప్రచూరించడం జరిగింది. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వైద్యాధికారులు ఆకస్మికంగా ఆస్పత్రిని సందర్శించారు. రోగుల ఇబ్బందులపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశి

ఏరియా ఆసుపత్రిలో తాగునీటి కరువు



వరావు సాయంత్రం ఆకస్మికంగా వర్ధన్నపేట ఏరియా హాస్పిటల్‌ను సందర్శించారు. హాస్పిటల్‌లో ఉన్న తాగునీటి సమస్యపై తెలుసు కున్నారు. తాగునీరు ఎలా అంది స్తున్నారని, స్థానిక వైద్యులు, సూప రింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తిని అడు గగా . ఓపి పేషెంట్ల కొరకు ప్రతిరోజు మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ తెప్పించి ప్రజలకు అందిస్తున్నామని వాస్త వానికి విరుద్ధంగా చెప్పారు. ఎప్పుడో ఒకసారి వాటర్ ట్యాంక్ తెప్పించి చేతులు దులుపుకుంటారు. నీటి సమస్యను తీర్చడానికి వాటర్ ప్లాట్‌ఫామ్ నిర్మించారు. ట్యాంక్ తెప్పించారు తప్ప నేటికీ అందుబాటులో లేదు. నీటి సమస్యతో ఇబ్బందులు తీవ్రతరం కావడంతో పేషెంట్లు రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తుండడంతో "నవతెలంగాణ" ప్రత్యేక కథనం ప్రచురించింది. సోమవారం ఉదయాన్నే పత్రికలు ప్రచురించిన విషయం తెలుసుకుని ఉదయాన్నే ఆస్పత్రి ఆరు బయట ఉన్న వాటర్ ఫ్రిడ్జ్ లో నింపారు. ఆదివారం వైద్యులు అందుబాటులో నిన్న ఎవరున్నారని జిల్లా అధికారులు అడుగగా డాక్టర్ భరత్ ఉన్నాడని మధ్యాహ్నం భోజన సమయానికి ఇంటికి వెళ్లినట్లు చెప్పారు. వాస్తవానికి డాక్టర్ భరత్ సొంత క్లినిక్ లో వైద్యం నిర్వహిస్తున్న వాస్తవ ఆధారాలు సహా ఉన్నాయి. అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి తప్పు లేకుండా అధికారులకు సర్ది చెప్పుకున్నారు. పేషెంట్లకు తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలని వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలని లేదా తగిన చర్యలు తీసుకుంటామని వారు వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో నోటీస్ బోర్డు పెట్టినప్పటికీ డాక్టర్ పేరు తేదీ లేకుండా ఖాళీ బోర్డు వేలాడేది సోమవారం నాడు సరిచేసి నోటీస్ బోర్డు అధికారులకు చూపించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు, సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

- కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే

నవతెలంగాణ-వరంగల్



ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కారం నిమిత్తం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన 88 ఫిర్యాదులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓలు రమేష్ లక్ష్మారెడ్డి ఇన్‌ఛార్జ్, సీపీ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 21నుంచి పదవతరగతి పరీక్షలు

నవతెలంగాణ-నర్సంపేట

ఈనెల 21నుంచి నిర్వహించనున్న పదవతరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి కొర్ర సారయ్య తెలిపారు. సోమవారం నర్సంపేట మండల వనరుల కేంద్రంలో ఎంఈవో మాట్లాడుతూ ఉదయం నర్సంపేటలో 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9:30 నుంచి 12:30 వరకు పరీక్ష ఉంటుందని ఇందుకోసం అన్ని రకాల జాగ్రత్తలు, సౌకర్యాలు తీసుకోవడంతో పాటు పరీక్షలకు సంబంధించిన ఇన్విజిలేటర్స్‌తో పాటు డిపార్టుమెంట్, సీఎస్. సీటింగ్ స్క్వాడ్‌లను నియమించిననట్లు ఎంఈవో చెప్పారు. 6సెంటర్లకుగాను 1100మంది విద్యార్థులు, పరీక్షలు రాయగా 61మంది ఇన్విజిటేటర్స్, 6గురు డీవోలు, 6గురు సీఎస్‌లు, 6గురు సీటింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసినట్లు ఎంఈవో పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ ఉన్నతపాఠశాల, గీతాంజలి ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, సోషల్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాల, విజ్‌డమ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు ఎంఈవో తెలిపారు. వైద్య సిబ్బంది, నీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఎంఈ వో తెలిపారు.

వెంకటేశ్వరస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఎర్రగట్టుగుట్ట శ్రీ స్వయంభు వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఈవో వెంకట్రావు ఎమ్మెల్యే నాగరాజుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి వెంకటస్వామి, డైరెక్టర్లు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, మాజీకార్పొరేటర్ జక్కుల శ్రీనివాస్,ఆత్మకూరు ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, హసన్‌పర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, కనపర్తి రాజు, నాయకులు గడ్డం శివరాంప్రసాద్, వీసం సురేందర్‌రెడ్డి, మార్క రాజు, చిర్ర రాము, సంతోష్, గడ్డం అరుణ్, వరుణ్, సుమంత్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు చైర్మన్ జంగా పరామర్శ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రమాదంలో గాయపడి రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు విజయ్‌ను, చేయికి బలమైన దెబ్బతో బాధపడుతున్న ఎండి.రబ్బానిని ఆయన స్వగృహంలో సోమవారం తెలంగాణఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ జంగారాఘవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఏ మాత్రం ధైర్యం కోల్పోవద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శించిన వారిలో 47వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెల విజయ్ కుమార్, రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, అశోక్, గంగుల రాజిరెడ్డి, మహిళా నాయకురాలు అర్చన, దేవర రమేష్, ఆసిఫ్ తదితరులు ఉన్నారు.

దామెర జెడ్పీహెచ్‌ఎస్‌లో వార్షికోత్సవం, వీడ్కోలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని దామెర జెడ్పీహెచ్‌ఎస్‌లో వార్షికోత్సవం, వీడ్కోలు కార్యక్రమాలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్యనందిస్తున్నామని, అనుభవం కలిగి ఉపాధ్యాయులు ఉన్నారని మన ఊరి పిల్లలను మన పాఠశాల లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి మా ఉపాధ్యాయుల బందం ఎల్లవేళలా కషి చేస్తుందని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సల్మాన్, వీరాచారి రామాంజనేయులు, సంపత్, కుమారస్వామి, ఉమ్లా,గీతా, సుజాత, మంత్రి రవికుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నర్సక్కపల్లిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సక్కపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు జుంకజువ్వ కుమారస్వామి, మాజీ జెడ్పీటీసీ పాడి కల్పన దేవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోడెపాక ఐలయ్య, అవుల సుమన్, కోడెపాక ప్రశాంత్, నాయకులు తిరుపతిరెడ్డి, విజేందర్,రవి,రవీందర్, నాగుర్ల శ్రీనివాస్, నీట్టే బాలరాజు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

19న టీజీఈఆర్సీ చైర్మన్ బహిరంగ విచారణ

నవతెలంగాణ-నక్కలగుట్ట

టీజిఈఆర్సీ, టిజిఎస్‌పిడిసిఎల్ నక్కలగుట్ట 2025-26 ఆర్థిక సంవత్సరానికి సవరణ చేసిన ఆదాయ ఆవశ్యకత, రిటైల్ సరఫరా ధరలు, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జ్‌ల ప్రతిపాదనల పై బహిరంగ విచారణను ఈ నెల 19న హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించడం జరుగుతుందని టీజీ ఎన్‌పీడీసీఎల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం ఉద యం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ బహిరంగ విచారణకు టీజిఈఆర్సీ చైర్మన్ డాక్టర్ జస్టిస్ దేవరాజు నాగార్జున్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని 17జిల్లాల విద్యుత్ వినియోగదారులు భాగస్వాములై అభిప్రాయాలను తెలపాలన్నారు.

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హాస్టల్ విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించిన వార్డెన్ సదానందంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్వేరో స్టూడెంట్స్ అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగరంలోని కాకాజీకాలనీలోని ఎస్సీహాస్టల్‌లో గత నెల ఫిబ్రవరి 21న వార్డెన్ సదానందం విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించి చేయి విరిగేలాకొట్టినా నేటి వరకు ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. సోషల్‌వెల్ఫేర్ డీడీ స్పందించకపోవడం పట్ల స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు ధర్నా నిర్వహించి వార్డెన్ సదానందంను వెంటనే విధుల నుంచి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెట్టుపల్లి శివకుమార్, రాజ్ కుమార్, చరణ్,రఘు,శ్రీరామ్, కృష్ణ, ప్రవీణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచితంగా వీల్‌చైర్‌ల పంపిణీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలలో బొగ్గరపు రామకృష్ణ ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 11 మంది నిరుపేద ఫ్లోర్‌వాకర్ దివ్యాంగులకు వీల్ చైర్‌లను, ఊత కర్రలను ఉచితంగా పంపిణీ చేశారు. దాతల సహాయంతో నిరుపేద వికలాంగులకు ఉచితంగా వీల్‌చైర్లు అందజేస్తూ వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న రామకృష్ణ,వారికి సహకరిస్తున్న దాతలకు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు ఎండి.అజీమ్, బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, పోరండ్ల సంపత్, బైల గోపి, శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాల ఇంచార్జీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నంది అవార్డు అందుకున్న హన్విక

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గట్లకానిపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి పవనకుమార్ మాధురిల కుమార్తె బొమ్మకంటి హన్వికకు నృత్యపోటీల్లో సోమవారం నంది అవార్డు అందుకున్నారు. కేఎన్‌డీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆకాడమీ జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు 2025 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్, కేరళ, ఛత్తీస్‌గడ్, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి 150మందికి పైగా హాజరుకాగా బొమ్మకంటి హన్విక పాల్గొని నంది అవార్డు అందుకుంది. డాన్స్ మాస్టర్ కళ్యాణ్, ఖుషి మాస్టర్ల ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్‌పీఆర్ వెంకటేష్, గాయకులు, చైర్మన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. హన్వికను గ్రామస్తులు అభినందించారు.

ఫిల్టర్ బెడ్ సందర్శించిన మేయర్, అధికారులు

నవతెలంగాణ-నయీంనగర్



వేసవికాలంలో మంచినీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నీటి సరఫరా సమస్యను ఎదుర్కొనేందుకు, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ప్రణాళికలను సిద్ధం చేయుటకు సోమవారం వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ, సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రవీణ్ చంద్ర, ఈఈ రవికుమార్, డీఈ మహేందర్, సారంగం, కార్తీక్ రెడ్డి, నీటిసరఫరా విభాగం అధికారులు సందర్శించారు. అనంతరం కార్పొరేటర్ డివిజన్ ప్రజలకు మంచినీటి సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం లేకుండా సక్రమంగా జరిగే విధంగా చేపట్టాల్సిన చర్యలను మేయర్, మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకపోగా, సూచనలపై సానుకూలంగా స్పందిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను, మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ ప్రావీణ్య, అదనపుకలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు ప్రజావాణిలో 76 అర్జీలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, కాజీపేట్ తహసిల్దార్ భావుసింగ్, ఇతర జిల్లా అధికారులతో పాటు పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సమకరించాలి : ఆర్డీఓ

నవతెలంగాణ-నక్కలగుట్ట



ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6,7,8ల సవరణలపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో నూతన ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్‌ఓల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహ కరించాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయడంతోపాటు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నాయబ్ తహసిల్దార్ సిరంగి విఠలేశ్వర్, రాజకీయపార్టీల ప్రతినిధులు ఎండి. నేహాల్, రావుఅమరేందర్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్యామ్‌సుందర్,సయ్యద్‌ఫైజుల్లాతదితరులు పాల్గొన్నారు.

ఒంటిపూటబడి... విద్యార్థులు జాగ్రత్త మరి

నవతెలంగాణ-ధర్మసాగర్



ఎండలు మండుతుండటంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం శనివారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభించింది. ఏప్రిల్ 23 వరకు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో దీనిని అమలు చేయనున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు. మధ్యాహ్నం మండుటెండలో ఇళ్లకు తిరిగి రావాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఎండబారిన పడ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

చిన్నారులు ఇలా..

జిల్లాలో 14 మండలాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 1,36,434 మంది విద్యార్థులు ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్నారు. వీరంతా ఒంటిపూట బడులకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థుల్లో కొందరు ఇతర గ్రామాలకు, పట్టణాల్లో ఉండే ప్రైవేటు పాఠశాలలకు వాహనాల్లో.. నడుచుకుంటూ వెళ్లే వారు సుమారు 1.12 లక్షల మందికి పైగా ఉన్నారు. వీరంతా మధ్యాహ్నం 12:30 తరువాత పాఠశాల నుంచి వారు ఎండలో ప్రయాణాలు చేసి, నడుచుకుంటూ ఇంటికి చేరుకో వాల్సి ఉంటుంది.

ఇవి పాటించండి...

ఇవి చిన్నపిల్లలను పాఠశాల నుంచి తీసుకొచ్చే సమయంలో గొడుగు వాడటం.. లేదా విద్యార్థులకు టోపీలు పెట్టడం తప్పనిసరి. వీలైతే ముఖానికి గుడ్డ కట్టుకోవడం అలవాటు చేయాలి. ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల సమయంలో అతినీలలోహిత కిరణాలు పడుతుంటాయి.ఎండలో తిరిగితే చర్మాన్ని దెబ్బతీస్తాయి. అందుకే బడి ముగియగానే వీలై నంత నీడలో ఉండటం మంచిది.

సెల్‌ఫోన్‌కు దూరంగా....

పిల్లలకు ఎక్కువ సమయం విరామం లభించడంతో సెల్‌ఫోన్‌లు అధికంగా చూసే ప్రమాదం ఉంది. ఈ విషయంలో తల్లిదండ్రులు నియంత్రణ పాటించాలి. అవసరమైతే వారు కూడా పిల్లల ముందు ఉపయోగించకపోవడం మంచిది. సాయంత్రం వేళ ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వార్షిక పరీక్షలు ఉంటున్నందున విద్యార్థులను చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.

ఎన్నికల్లో లబ్ధికోసమే బహిరంగ సభలు : బీఆర్ఎస్

నవతెలంగాణ-నక్కలగుట్ట



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్దికోసమే సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు కొత్త నాటకాలకు తీరతీశారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ.రాజయ్యలు విమర్శించారు. సోమవారం హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. సభకు ఎన్నికల కోసం రాలేదంటూనే, వారి చేష్టలన్నీ ఎన్నికల్లో లబ్దికోసమే ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఉప ఎన్నికలంటూ వస్తే వారికి ఓటమి తప్పదని, నాడు స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో నాటి ముఖ్యమంత్రులు వైఎస్సార్, కిరణ్ కుమార్ రెడ్డి వస్తే నాడు మాపై ఎటువంటి నిర్బంధాలు కొనసాగేవో నిన్న కూడా అలాంటి నిర్బంధాలేఎదురయ్యాయని భయంకరమైన వాతావరణం ఘనపూర్ నియోజవర్గంలో నెలకొందని అంతా అక్రమ అరెస్ట్‌లేనని, అందులో భాగంగానే తాటికొండ రాజయ్యను గృహనిర్బంధం చేశారని విమర్శించారు. కోచ్ ఫ్యాక్టరీ గురించి, ఎయిర్‌పోర్ట్, గిరిజన విశ్వవిద్యాలయం గురించి కొట్లా డింది కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

తిన్నింటి వాసాలు లెక్కపెట్టే వ్యక్తి శ్రీహరి...

జీవిగంజి పోసి అన్ని పదవులు బీఆర్ఎస్ పార్టీ భిక్షే... అన్ని అనుభవించి బిడ్డకు కూడా టికెట్ ఇచ్చినా పార్టీ మోసం చేసిన వ్యక్తి కడియం శ్రీహరి,నీకున్న భవంతులు ఎలా వచ్చాయో చెప్పాలని కళ్లున్న కబోది లాగా కడియం శ్రీహరి మాట్లాడాడు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం సస్యశ్యామలమైంది

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి ఆదివారం కేసీఆర్, కేసీఆర్ కుటుంబంపై అసభ్యకరమైన మాటలు మాట్లాడారని బీఆర్ఎస్ శ్రేణులమైన మాకు ఓపిక నశించింది,ఇకపై రేవంత్ రెడ్డి తీరులోనే మా సమాధానం ఉంటుందన్నారు.ఈ సమావేశంలో కూడా మాజీ చైర్మన్ మరి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడికి నేతల ఘన నివాళులు

నవతెలంగాణ-ఐనవోలు



మండలం పంతిని గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర రావు అనారోగ్యంతో అకాల మృతి చెందాడు. వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం, వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ అనిమిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ సిలువేరు కుమారస్వామి, మాజీ సర్పంచ్ తూళ్ళ కుమార స్వామి, మాజీ నీటి తీర్వ సంఘం అధ్యక్షులు కరిమిళ్ళ సంపత్ రావు, సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గణేష్, సీనియర్ నాయకుడు తుమ్మల యాకయ్య సాంబయ్య, శ్రీనివాస్ మరియు నాయకులు పాల్గొన్నారు.

మార్నేని దంపతుల నివాళి...

మాజీ ఎంపిటిసి బోయినపల్లి సోమేశ్వరరావు అనారోగ్యంతో మతిచెందగా వారి పార్థీవ దేహానికి తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని దంపతులు నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మీరు వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మండలంలోని పంతిని గ్రామ మాజీ ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వరరావు సోమవారం మతి చెందగా నందనం పిఎసిఎస్ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, పంతిని మాజీ సర్పంచ్ ప్రేమలత పూర్ణచందర్ రావు, మాజీ సర్పంచ్ కావటి స్వామి, తక్కలపల్లి పాపారావు,దుపెల్లి కొమురయ్యలు భౌతికదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

కేంద్ర ప్రభుత్వం పెత్తనం సహించం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనాన్ని నిరసిస్తూ పీ డీ ఎస్ య ఆధ్వర్యంలో హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్లో నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి యూనివర్సిటీలపై కేంద్ర ప్రభుత్వ పెరిగిందని దానికి రాష్ట్రంలో పెరుగుతున్న ప్రైవేటు యూనివర్సిటీ లేని నిదర్శనమని అన్నారు. పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనాలు యూనివర్సిటీల బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న యుజిసి నిబంధనలను తొలగించి కేంద్రం పెత్తనం చేయాలని చూడటం ప్రైవేటు యూనివర్సిటీలకు కొమ్ము కాయడమే అవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పలువురు రిటైర్డ్ ప్రొఫెసర్లు, పిడిఎస్యు జాతీయ కార్యవర్గ సభ్యులు విజయ్ కన్నా, రాష్ట్ర నాయకులు సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచే ఎల్ఆర్ఎస్

నవతెలంగాణ-నయీంనగర్



భూ క్రమబద్దీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) ఈనెల 31లోగా పూర్తి చేయాలనే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు చర్యలు వేగవంతం చేశారు. దరఖాస్తుదారుల్లో ఇప్పటికీ ఒకింత అయోమయం నెలకొంది. ఎక్కడికి వెళ్లాలి ?. రుసుం ఎంత కట్టాలి ?. ఎలా చెల్లించాలనే విషయాల్లో చాలా సందేహాలు ఉన్నాయి. సాంకేతిక అవగాహన కలిగి, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్ అందుబాటులో ఉంటే రుసుం చెల్లింపుకు మార్గం సులభమవుతుంది. గూగుల్ సెర్చ్ ఎల్ఆర్ఎస్ 2020 అని టైప్ చేయాలి. అక్కడ 'వెల్‌కమ్ టు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్'పై క్లిక్‌చేసి తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అక్కడ హోం పేజీలో 'సిటీజన్ లాగిన్'ను ఎంచుకోవాలి. అందులో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు సమయంలో మనం ఇచ్చిన ఫోన్ నంబర్‌ను నమోదు చేయాలి. ఓటీపీ కోసం క్లిక్‌చేయగానే మన సెల్‌ఫోన్‌కు ఓటీపీ నెంబర్ వస్తుంది. దాన్ని అక్కడ నమోదు చేసి వ్యాలిడెట్ చేసుకోవాలి. వివరాలు సరిచూసుకొని ముందుకు సాగేందుకు ప్రొసీడ్‌ను క్లిక్ చేయాలి. స్వీయ ధృవీకరణకు సంబంధించిన అన్ని అంశాలను మనం అంగీకరిస్తూ పేమెంట్ బటన్‌ను క్లిక్ చేయాలి. అక్కడ క్యూఆర్ కోడ్‌ను చూపించే బటన్‌ను నొక్కాలి. ఆ తర్వాత మన సెల్‌ఫోన్ నెంబర్ నమోదు చేయాలి. కంటిన్యూ అండ్ పే పై క్లిక్ చేయాలి. ఫోన్‌పే, గూగుల్ పే ఆధారంగా అక్కడ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి డబ్బులు చెల్లించాలి. పేమెంట్ విజయవంతమైతే ఆ రసీదును డౌన్‌లోడ్ చేసుకోవాలి.

హెచ్‌డబ్ల్యూఓ ఫలితాల్లో కేయూ విద్యార్థులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



టిజీపీఎస్సీ విడుదల చేసిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫైనల్ ఫలితాల్లో . కాకతీయ విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్‌లో పరిశోధక విద్యార్థి బినవేణి పరుశురాం యాదవ్ రాష్ట్రస్థాయిలో 35వ ర్యాంకుతో బీసీ వెల్ఫేర్ పాఠశాలలో ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా వారిని తోటి విద్యార్థులు, పరిశోధక మిత్రులు ఉపాధ్యాయులు అభినందించారు.

20న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 20న ములుగురోడ్డులోని ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించనున్న ఉద్యోగమేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. హెచ్‌డిఎఫ్‌సి, ఆక్సిస్ బ్యాంక్ హైదరాబాద్ లో దాదాపు (20) ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళా నిర్వహించబడును. వయసు 18 నుండి 35 ఏళు గల డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని, సంవత్సరానికి రూ.2.2లక్షల నుంచి రూ.2.4లక్షల వరకు వేతనం చెల్లించడం జరుగు తుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని వివరించారు. అర్హత, ఆసక్తి గల యువతీ యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ములుగురోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణంలోని జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో ఉదయం 11లకు 20న జరుగు జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9848895937లో సంప్రదించాలని మల్లయ్య తెలిపారు.

కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడెపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తడక ఈశ్వర్ తల్లి తడక మల్లక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సోమవారం తడక ఈశ్వర్ను, సోదరులు తడక శంకరయ్య, ఇంద్రసేన, రిపోర్టర్ బుర్ర సంపత్ కుమార్ గౌడ్‌ను పరామర్శించారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-దామెర



దామెర శివారులోని ఎస్సా రెస్పీ కాలువలో సోమవారం మ ధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తి మృ తదేహం కొట్టుకొని వచ్చిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ట్రైనీ ఐపీఎస్ ఆఫీసర్ మనన్ భట్ పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, దామెర ఎస్ఐ కొంక అశోక్ ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. ఎస్సారెస్పీ కాలువ ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఎస్సారెస్పీ డీఈతో మాట్లాడి నీటి ప్రవాహాన్ని తగ్గించి స్థానికుడైన పండుగ శ్రీను సహకారంతో మృతదేహాన్ని కాలువ లోనుంచి బయటకు తీశారు. మృ తదేహం లభించిందని వివిధ పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించగా ఎల్కతుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈనెల8న ఎస్సారెస్పీ కెనాల్‌లో కొట్టుకు పోయిన వ్యక్తిగా అనుమానంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అం దించారు. వెంటనే ఎల్కతుర్తి పోలీసులు, వ్యక్తి కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా తమ కుమారుడు ఎల్కతుర్తికి చెందిన మహమ్మద్ సలీం (25)గా గుర్తించారు. మృతదేహాన్ని చూసి కు టుంబ సభ్యులు రోధించారు. కెనాల్‌లో పడి చాలారోజులు కావడంతో కుళ్లి పోయి ఉండడంతో వైద్యులను ఘటనా స్థలానికి పిలిపించి అక్కడే పంచనా మా, పోస్టుమార్టంను నిర్వహించి కుటుంబ సభ్యులకు అందించారు.

ప్రైవేట్ హాస్పిటల్ ఉద్యోగిని పట్ల యాజమాని ఆగ్రహం

- **డయల్ 100కు ఫిర్యాదు చేసిన బంధువులు**

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్‌పై ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా లేవని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఆగ్రహం వ్యక్తం చేయగా ఆ ఉద్యోగిని కుటుంబ సభ్యులు డయల్ 100కు ఫిర్యాదు చేసిన సంఘటన సోమవారం హనుమకొండ నగరంలో చోటు చేసుకుంది. హనుమకొండలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రిసెప్షనిస్టుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని యజమాని రమేష్ ఉదయం పరిశుభ్రతపై మందలించడంతో మనస్థాపానికి గురైన ఆ ఉద్యోగిని తన భర్తకు సమాచారం అందించింది. దీంతో అక్కడకు చేరుకున్న ఆమె కుటుంబ సభ్యులు, భర్త వెంటనే 100ద్వారా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే హాస్పిటల్‌కు చేరుకున్న పోలీసులు విచారణ జరిపినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న మీడియా ప్రతి నిధులు హాస్పిటల్ చేరుకోగా, ఇది మా కుటుంబ సమస్య అంటూ దాటవేసే ప్రయత్నం చేశారు. సదరు కూడా హాస్పిటల్‌లో కొందరు మహిళా ఉద్యోగి నిలపై ఇలాగే దురుసుగాప్రవర్తించారని, మహిళా సిబ్బందిపై అసభ్యకరంగా మాట్లాడినట్లు హాస్పిటల్‌లో పనిచేసిమానేసిన కొందరు ఫోన్‌ద్వారా మీడి యాకు సమాచారం ఇచ్చారు. తన కింద పనిచేసే వారిపై బానిసంగా చూస్తూ, ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడిన ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సదరు మహిళా ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంబంధిత వైద్యుడు ఆ ఉద్యోగికి క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

ఎత్తిపోతల పథకానికి భూసేకరణ కోసం..

రైతులకు ముందస్తు సమాచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాలేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రజా ప్రయోజనాల కోసం ప్రధాన కాలువ నిర్మాణానికి మండలంలో భూసేకరణ చేపడుతున్నట్లు ఆర్అండ్ఆర్ ప్రత్యేక కలెక్టర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయం నోటీసు బోర్డు పెట్టినట్టు తెలిపారు. మండలంలోని ఎల్కేశ్వరం, బెంగళూరు, బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, ముక్తిపల్లి, అంబటిపల్లి, లక్ష్మీపూర్, సూరారం, రాపల్లికోట, మేడిగడ్డ, కిష్టరావుపేట, ఎంకపల్లి గ్రామ శివారులలోని విస్తీర్ణం ఏ 85-08 1/2 గంటల భూమిని మందిరం చేరవు కింద ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటరీల తవ్వకానికి భూసేకరణ జరుపుతున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తాసిల్దార్ కార్యాలయంతో పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రకటించబడుతుందని తెలిపారు.

సమస్యల సాధన కోసం పాదయాత్ర

నవతెలంగాణ-వాజేడు

గుడిసెవాసులకు తాగునీళ్ల, విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గుడిసెల కేంద్రం నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు చేపట్టిన పాదయాత్రను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆది వాసులకు తాగటానికి నీళ్ల ఏర్పాటు చేయ టంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తు న్నారని, ప్రభుత్వం పేదల పట్ల చిన్నచూపు చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ దావుద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కృష్ణబాబు, జేజ్జరి దామోదర్, పూనెం కృష్ణబాబు, బత్తుల సంతోష్, కుర్సం ప్రవీణ్, నాగమణి శాంతకుమారి, శారద పాల్గొన్నారు.





సింగరేణి కాంటాక్ట్ ఉద్యోగుల కోసం

పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఒప్పందం

నవతెలంగాణ-గణపురం

కేటీకే ఓసీ-3 ప్రాజెక్టులో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బి) అధికారులతో సోమవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి పీఎన్బీ సర్కిల్ హెడ్ సుజిత్, భూపాలపల్లి పీఎన్బీ మేనేజర్ ప్రమోద్. ఓసీ-3 ప్రాజెక్టుకు చెందిన కాంట్రాక్టర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పీఎన్బీ, సింగరేణి సంస్థ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం, కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం రూ. 40 లక్షల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరిగింది. ఈ పథకం ప్రకారం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు విధి నిర్వహణ సమయంలో అనుకోని ప్రమాదాలు సంభవించిన సందర్భంలో ఈ బీమా ద్వారా ఆర్థిక సాయం లభిస్తుందన్నారు. పీఎన్బీ అధికారులు ఈ పథకం గురించి, కాంట్రాక్టర్లకు అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రమాద బీమా క్లెయిమ్ ప్రక్రియ, పాలసీ ప్రయోజనాలు మరియు నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు. సింగరేణి మేనేజ్మెంట్ తరపున మేనేజర్ భాను ప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ సాయికృష్ణ మరియు డిప్యూటీ పర్సనల్ మేనేజర్ క్రాంతికుమార్ సమావేశంలో పాల్గొని పీఎన్బీ అధికారులతో సమన్వయం చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న ఈ ప్రమాద బీమా పథకం ద్వారా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రత లభించనున్నదని తెలిపారు.



కుష్టు వ్యాధి నివారణకు చర్యలు

నవతెలంగాణ-గణపురం

ప్రారంభ దశలోనే కుష్టువ్యాధిని గుర్తించి ఎండీటీ చికిత్సను వాడితే వ్యాధిని, దాని వల్ల కలిగే అంగవైకల్యాలను నివారించవచ్చునని సూపర్వైజర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని బసవరాజుపల్లి, పరశురాంపల్లి గ్రామాలలో ఇంటింటికి సర్వే చేశారు. జాతీయ కుష్టువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. శరీరంపై తెల్లని, ఎర్రని రాగి రంగు గల మచ్చలు, ఆ మచ్చలపై స్పర్శ లేకుండా మొద్దుబారి వుండడం. ముఖంపై నూనె పోసినట్లు మెరుస్తూ వుండడం, చెవుల తమ్మెలు లావెక్కడం, దద్దుర్లు రావడం లాంటివి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పరమేశ్వర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

మహదేవపూర్ : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూల కోసం సోమవారం నుండి ఈ నెల 30వరకు ప్రతి గ్రామంలో సోమవారం సర్వే చేపట్టినట్టు అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కళ్యాణి తెలిపారు అంబడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మహదేవపూర్, పలిమెల మండలాలోని సూరారం అంబటిపల్లి, పంకెన, పలిమెల, నీలంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లో గల అన్ని గ్రామాలలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం సందర్భంగా ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల డాక్టర్లుసోనాజి (హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్) లక్ష్మి (హెల్త్ విజిటర్) సత్యనారాయణ (లెప్రసీ మోడల్ పర్సన్) సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.



ఆయిల్ ఫామ్ వల్ల అధిక లాభాలు

నవతెలంగాణ-రేగొండ

ఆయిల్ ఫామ్ వల్ల రైతుకు అధిక లాభం చేకూరుతుందని సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాన్యం తెలిపారు. ఆయిల్ సీడ్ వల్ల టన్నుకి రూ.20వేల850 ధర పలుకుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే క్రమంలో ఆయిల్ పామ్ కోతకు వచ్చినపంటను టన్నుకు రూ.20.850 చెల్లించి సువెన్ అగ్రో ఇండస్ట్రీ వారు సోమవారం కొనుగోలు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందచేసి ప్రతిష్టాత్మకంగా రైతులతో ఆయిల్ పామ్ పంటను సాగు చేయించారు. రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన బైరెడ్డి ప్రభాకర్రెడ్డి, మొదటగా ఆయిల్పామ్ ఆరు ఎకరాలలో సాగు చేయగా, పంట మూడేండ్ల ఐదు నెలలకు కోతకు వచ్చింది. దీంతో ఒప్పందంలో భాగంగా మొక్కలను అందించిన సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రతినిధులు పంట చేను వద్దకు వెళ్లి కొనుగోలు చేశారు. అధిక ధరకు కొనుగోలు చేయడంతో రైతు ఆనందం వ్యక్తం చేశాడు. కూలీల ఖర్చు లేకుండా ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్సాగు చేయడం లాభదాయకంగా ఉందని రైతు సంతోషంగా ఉందని కూలీల ఖర్చు తగ్గిందని అధిక లాభం రావడంతో ఆనందంగా ఉందని, రైతులు ఆయిల్ ఫామ్పై దృష్టి సారించాలని సూచించారు.



పరీక్షలంటే ఆందోళన చెందొద్దు

పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత

నవతెలంగాణ-మహదేవపూర్

విద్యార్థులు పరీక్ష సమయంలో ఆందోళన చెందొద్దని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుస్మిత విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఉపాధ్యాయులు రమాదేవి, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ వ్యవస్థ నిర్మూలనకు కేంద్రం కుట్ర

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య

నవతెలంగాణ-ములుగు

గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో నిరుపేద గర్భినులు, బాలింతలు, పసిపిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న ఐసిడిఎస్, అంగన్వాడి వ్యవస్థను నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఆ కుట్రలను అంగన్వాడీలు ఐక్యంగా తిప్పి కొట్టాలని సిఐటియు రాష్ట్ర సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 48గంటల మహాధర్నా, వంటవార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ వీరయ్య మాట్లాడుతూ ఐసిడిఎస్ అంగన్వాడి వ్యవస్థను ప్రైవేటీకరించడానికి బడా కార్పొరేట్లకు, బహుళ జాతి కంపెనీలకు ఫుడ్ సప్లై బాధ్యతలను అప్పజెప్పి ఫుడ్ ప్యాకెట్లను కొని పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యల వల్ల భవిష్యత్తులో ఐసిడిఎస్ అంగన్వాడీ వ్యవస్థ ఉండదని, నిరుపేద మహిళలకు పౌష్టికాహారం అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం విధానాలకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐసిడిఎస్లో నూతన జాతీయ విద్యా విధానం పీఎంశ్రీ పథకాన్ని అమలు చేయడానికి పూనుకుంటుందని అన్నారు. పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న అంగన్వాడి పిల్లలను విద్యావ్యవస్థలో విలీనం చేయడానికే పిఎంశ్రీ పథకం అని అన్నారు. ఐసీడీఎస్ అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాల్సింది పోయి కొత్త కొత్త సంస్కరణలతో ఐసిడిఎస్ను భ్రష్టు



పట్టిస్తున్నారని అన్నారు. అంగన్వాడీలకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని, మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలకు వెంటనే పెంచాలని జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన వారికి ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని, కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కనీస వేతనం రూ.18 ఈ అసెంబ్లీ సమావేశాలలోనే ప్రకటించాలన్నారు. ఈ ధర్నాకు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్ నీలాదేవి, బందం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్, సోమ మల్లారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కురెందుల సమ్మక్క, జిల్లా నాయకులు పద్మారాణి, సరిత, రమ, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, వెంకటరమణ, పార్వతి, లక్ష్మీనరసమ్మ, సుమలత, రుక్మిణి , నిర్మల తదితరులు 350 మంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏఐ ద్వారా సులభంగా విద్యా బోధన

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

చల్వాయి ఎంపీపీఎస్లో ఏఐ విద్యా బోధన ప్రారంభం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా విద్యార్థులకు సులభంగా విద్యా బోధన అందుతుందనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్యాబోధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్టు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద నేటి నుండి జిల్లాలోని 5 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన అందించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరి గిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈ రోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ఇష్టగోష్టి

పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.



విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇష్టగోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు.అనంతరం జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ స్కూలు విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ పాణిని, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జయప్రద, ఎంఈఓ దివాకర్, ఎంపీడీఓ జవహర్రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏఎంఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు పగటిబందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 21వ తేది నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతీరాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను తహశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు మొబైల్ సేవల వాహనం ఏర్పాటు చేయాలని వేసవి దష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర ముందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం ఉండాలని,ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తక్షణమే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, క్రైమ్ డిఎస్పీ నారాయణ, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్ పై కలెక్టర్ ఆగ్రహం

కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, రైతు భరోసా వంటి నిధులు చెల్లింపు చేయకుండా ఎందుకు హోల్డ్ పెట్టారు, హోల్డ్లో పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారని జిల్లా కలెక్టర్ రాహుల్శర్మ గోరికొత్తపల్లి మండల తెలంగాణ బ్యాంక్ మేనేజర్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో నిధులు చెల్లించకుండా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని గోరికొత్తపల్లి మండలం, బాలయ్యపల్లి గ్రామానికి చెందిన యాదగిరి అనే వ్యక్తి చేసిన పిర్యాదుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే మేనేజర్కు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు ఎందుకు జమ చేస్తున్నారని, ప్రజలను ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా సర్దుబాటు చేసే అధికారం మీకు లేదని, ప్రభుత్వం ఇచ్చే నిధులు ఇతర రుణాలకు జమ చేయొద్దని తక్షణమే నిధులు చెల్లింపులు చేయాలని మేనేజర్ను ఆదేశించారు. చెల్లింపుపై తనకు సమగ్ర సమాచారం ఇవ్వాలని, జాప్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చల్లగరిగలో కూడా ఇలాంటి సంఘటన జరిగిందని, మున్ముందు ఇలాంటి ఫిర్యాదులు వస్తే చైర్మన్కు నివేదిక పంపుతామని ఆయన స్పష్టం చేశారు.



దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి

ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు.అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తు.చ. తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రజా వాణిలో దరఖాస్తుల స్వీకరించి ఆయా విభాగాల అధికారులకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

విద్యార్థుల్లో కంటి సమస్యలను పరిష్కరించేందుకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం, ఐడీఓసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దృష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కంటి పరిరక్షణకు అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గత నెలలో కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు.దష్టి లోపం ఉన్న 658మంది విద్యార్థుల్లో 292మందికి మొదటి విడతగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన విద్యార్థులకు త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. కంటి పరీక్షల నిర్వహణ కోసం చిట్యాల, మహాదేవ్పూర్ మండలాలను యూనిట్గా తీసుకుని 4 ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్బిఎస్కే కో ఆర్డినేటర్ డా శ్రీనివాస్, పిఓ ప్రమోద్, ఆర్బిఎస్కే సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అంబాల పోషాలు గుండెపోటుతో మృతి

ఆయన మృతి పార్టీకి తీరని లోటు

ఎస్ వీరయ్య రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య,

జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అంబాల పోశాలు(70) సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. పోషాలు మృతితో మండల వ్యాప్తంగా సీపీఐ(ఎం) దిగ్భ్రాంతికి లోనైంది. పార్టీ నాయకులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజల సందర్శనార్థం పోషాలు మృతదేహాన్ని వారి స్వగృహంలో అందుబాటులో ఉంచారు. సుమారు 60ఏండ్ల పాటు పోషాలు పార్టీకి నిస్వార్థంగా సేవలందించారని కొనియాడారు. పార్టీలోని పలు అనుబంధ సంఘాలలో నాయకత్వం వహించి అభివృద్ధికి కృషి చేశారు. పోషాలు మృతి పార్టీకి తీరని లోటుని ఆ పార్టీ నాయకులు అన్నారు. పోషాలు మృత దేహానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య, జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివతో సహా పలువురు సీనియర్ నాయకులు విప్లవ జోహార్లు అర్పించారు. పార్టీ అభివద్ధికి ఎంతగానో కషిచేసిన పోషాలు మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు.





మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని లింగాల గ్రామపంచాయతీ పరిధిలోని బోటిలింగాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఊకే ఎలక్క సోదరుని కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో వారి కుటుంబాని పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దశదినకర్మకు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, మాజీ ఎంపీటీసీ ఊకె పోతురాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊకె నాగేశ్వరరావు, సతీష్, ముజఫర్ పాల్గొన్నారు.



జగదీశ్వర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-వెంకటాపురం

స్పీకర్ గడ్డం ప్రసాద్పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో జగదీశ్వర్రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మెన్ కిరణ్ కుమార్ వర్మ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దళితుడుని ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పి, ప్రతి దళితుడికి మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి దళితులను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలో ఉన్న పదేండ్లు దళితులపై అనేక దాడులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు వాళ్లకి అధికారానికి దూరం చేసినప్పటికీ దళిత వ్యతిరేక విధానాన్ని ఇంకా అవలంబిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ఎస్సీ సెల్ చైర్మన్ రావుల నాని, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టిమల్ల దేవసహాయం, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసం రమేష్, లై పురుషోత్తం,షేక్ షంషుద్దీన్ యాస మహేష్ కోకిల మల్లికార్జున రావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్రావు

నవతెలంగాణ-ములుగు

ప్రజా ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 19ఫిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు

నవతెలంగాణ-గణపురం

ప్రజల సమస్యలను సత్వరమే స్థానికంగా పరిష్కరించాలని సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యా లయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో నాలుగు ఫిర్యా దులు అంది నట్లు తహ సిల్దార్ మధుర కవి సత్య నారాయణస్వామి తెలిపారు. మండల స్థాయి అధికారులు పాల్గొన్న ప్రజా వాణిలో రెవెన్యూ సంబం ధించిన సమస్యలపై రెండు ఫిర్యా దులు, మండల పరిషత్కు సం బంధించిన సమస్యలపై రెండు ఫిర్యా దులు అందినట్లు తెలిపారు.

నవతెలంగాణ 4
జనగామ
మంగళవారం | మార్చి 18, 2025 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో యువతకు సముచితస్థానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

కాంగ్రెస్ పార్టీ యుతరానికి పెద్దపీట వేసి సముచితస్థానం కల్పిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాలలో రాణించి, సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. సీఎం నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యువతకు ప్రజల్లోకి తీసుకుంవెళ్లేందుకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ జన్మదిన వేడుకలో పాల్గొని శాలువలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా సందీప్, ఆముదాల మల్లారెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, చింతకింది మురారి, నీల రమేష్, ఉపేందర్‌రెడ్డి, హరికృష్ణ, జంగిటి సిద్దులు, జంగిటి సరేష్, నల్ల మహేందర్, దేవరకొండ రమేష్, అఖిల్ మాల, అభి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని మైదం చెరువు గ్రామపంచాయతీకి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త ధారావత్ దేవేందర్ కూతురు వివాహ రిసెప్షన్ వేడుకల్లో సోమవారం మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

21న సోమేశ్వరాలయంలో హుండీ లెక్కింపు

నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల హరిహరుల దివ్య క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 21న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు సోమవారం తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

గత కొద్ది రోజుల క్రితం బచ్చన్నపేట మండల కేంద్రంలోని బీడీ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన బాల చారి అకస్మాత్తుగా సంపులో పడి మతి చెందగా ఆయన కుటుంబానికి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. అనంతరం మతిని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా నిరుపేద కుటుంబానికి తోచిన సహాయం చేసి అండగా నిలిచిన నల్లనాగుల శ్వేత వెంకన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మ చారి, నాయకులు గుర్రం బాలరాజు, దాచేపల్లి రాజయ్య, కొడవటూర్ దేవస్థాన డైరెక్టర్ వెంకటయ్య,భాస్కర్,మచ్చ సుధాకర్ చింతల కర్ణాకర్ ఎండి ఆశ్రమం మహంకాల్ వెంకటయ్య శ్రీనివాస్ వెంకటేష్ ఆ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నాటి పూర్వ విద్యార్థులు అందరి కలయికతో ప్రత్యేక సమ్మేళనం జరుపుకున్నారు. సోమవారం స్థానిక శ్రీవాణి గురుకులపాఠశాలలో 1998-99 సంవత్సరం 10వతరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ మేరకు పూర్వ ఉపాధ్యాయులు రంగయ్య, సంపత్, వీరయ్య, టీవీ రాజు, శ్రీలత,గట్టు రాజును ఆత్మీయ పిలుపుతో పలకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజు, శ్రీకాంత్, రాకేష్, వనం రవి కిరణ్, సతీష్, చందర్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ ‌తి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రఘునాథపల్లి మండలం కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీమలపాటి రవీందర్ జీ (58) సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కాగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడురాంబాబు, బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి, నిడిగొండ చైర్మన్ గంగిడి నర్సింహరెడ్డి, జిల్లా నాయకులు నామాల బుచ్చయ్య, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, అల్లిబిల్లి క్రిష్ణ, డైరెక్టర్లు కావటి భాస్కర్, ఎండీ.బాషామియా, బంద కుమార్, రాజు, బీఆర్ఎస్ నాయకులు వారాల రమేష్, గూడ కిరణ్, రాజు, శ్రీకాంత్, నగేష్, రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు సంతాపం తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించొద్దు

నవతెలంగాణ-మహదేవపూర్



అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించొద్దని పలిమెల ఎస్ఐ రమేష్ అన్నారు. సోమవారం కమ్యూని టీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా సోమవారం పలిమెల మండలంలోని బురుగుగూడెం గ్రామాన్ని ఎస్సై రమేష్ సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించవద్దని, కొత్త వారి సమాచారం తప్పకుండా పోలీస్ వారికి అందించాలని సూచించారు. మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరిస్తూ వారికి సహాయం చేయడం, ఆశ్రయం ఇవ్వడం చట్టరీత్య నేరమన్నారు.

గ్రామంలోకి కొత్త వారు ఎవరైనా వస్తే వెంటనే పోలీస్‌లకి సమాచారం అందించాలని తెలిపారు. గుడుంబా అమ్మినా, తయారు చేసినా, సరఫరా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సివిల్, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పాలకుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పాయం శోభారాణి తెలిపారు. సోమవారం శోభారాణి మాట్లాడుతూ ఈ నెల 13న జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వంద మీటర్ల పరుగు పందెం విభాగంలో గుంజే శ్రీవల్లి, 400 మీటర్ల పరుగు పందెం విభాగంలో లాకావత్ నిఖిల్ ప్రతిభను కనబరిచి ఈ నెల 23న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ మామిండ్ల సోమల్లు, ఇంచార్జి ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, గుగులోతు బలరాం నాయక్, అశోక్ కుమార్, మరియ జ్యోతుత, రవి, అన్నా వజ్జల నరసింహమూర్తి, మాలతి లు అభినందించారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి ఎదగాలని, పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షించారు.

పొరపాట్లకు తావులేకుండా పరీక్షలు నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
- **ధర్మకంచ ఇంటర్ పరీక్షా కేంద్రం సందర్శన**

నవతెలంగాణ-జనగామ



పొరపాట్లకు తావులేకుండా ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని సోమవారం ధర్మకంచలోని ప్రభుత్వకో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశంలేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిన రైతులకు భరోసా ఇవ్వని ముఖ్యమంత్రి

- **జిల్లా పర్యటనలో కనీసం రైతు ప్రస్తావనే తీయని సీఎం**
- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి**



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో రైతుల పంటలు ఎండిపోయి రైతులు కన్నీళ్ల పెడుతుంటే స్టేషన్ ఘనపూర్ కు వచ్చిన ముఖ్యమంత్రి పంటలు ఎండిన రైతుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకుండా భరోసా ఇవ్వకుండా, వారిగోస పట్టించుకోకుండా ముఖ్యమంత్రి వ్యవహరించడం రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించి నట్లేనని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం ఇర్రి అహల్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ పొద్దున లేవగానే రైతుల గురించి మాట్లాడకుండా ఉండని చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ రైతుల డిక్లరేషన్ లో రైతులను ఉద్ధరిస్తామని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా పంటలంటిపోయి రైతులు తిప్పలు పడుతుంటే స్టేషన్ఘన్పూర్ సభలో కనీసం రైతు ప్రస్తావన కూడా ముఖ్యమంత్రి తీసుకురాకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు వేయగా వేసిన పంటలు ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా చెరువులు కుంటలు నింపక పోవడంతో నీరందకా ఎండిపోయాయని చెప్పారు. ముందు చూపుతో చెరువు కుంటలు నింపితే రైతులకు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. వర్షం నీరు సముద్రం పాలైంది, రైతుల బతుకులు ఆగమైపోయాయని, కాంగ్రెస్ పాలన రైతు వ్యతిరేక పాలనగా నడుస్తుందన్నారు. రైతు ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఇబ్బందులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దష్టికి తీసుకుపోయి జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకి నష్టపరిహారం రూ.50వేలు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులను సమీకరించి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, పుత్యనూరు ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, మునిగలరమేష్, చిట్యాల సోమన్న, కోడెపాక యాకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రికి తలంబ్రాలు అందజేత



నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో గోటితో వలిచిన బియ్యాన్ని (తలంబ్రాలను) సోమవారం భద్రాచలం రామాలయం ఏఈఓకు అందజేశారు. ఏప్రిల్ నెలలో శ్రీరామనవమి రోజున జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణానికి అవసరమయ్యే గోటితో వలసిన తలంబ్రాలను గత కొన్నేళ్లుగా అందజేస్తున్నారు.ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షుడు ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో 100మంది సేవకులతో కలిసి గోటితో వలసిన బియ్యంతో పాటు కళ్యాణం రోజు అన్నదాన ప్రసాదం కొరకు రెండు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆకుల దామోదర్,రాజేందర్,కనికల శివకృష్ణ, కురిమిళ్ల తిరుపతి, తనికెళ్ల వసంత, పోలు రాజమ్మ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

- **వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బానోతు భద్రు**

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని, లేనియెడల ఎస్సీ ఉప కులాలు తీవ్రంగా నష్టపోతాయని వీహెచ్‌పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ భద్రు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి దుంపెల్లి గూడెం జాంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్‌మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని భద్రు, దండోరా జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నరసయ్య లు ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగ నియమకాలు చేపడితే మాదిగలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కుట్రను ప్రజలు ప్రజా స్వామిక వాదులు గమనిస్తూన్నరని మాదిగ ఉపకులాల ప్రజలు చైతన్యంతోహక్కుల ఉద్యమాన్ని కొనసాగించాలని కోరారు. దీక్షా శిబిరానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి జాతీయ మానవ హక్కులకమిటీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు మద్దతు ప్రకటించారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యనగంధుల మొగిలి, మండల కార్యదర్శి జగిడి ప్రకాశ్, గోవిందరావుపేట గ్రామ బూత్ అధ్యక్షులు కేశపాక కార్తీక్, డప్పు కళ మండలి మండల నాయకులు జన్ను సాంబయ్య, కొత్తపల్లి నరేష్, గోపీదాస్ చిన్న సారయ్య, తెలంగాణ ఉద్యమకారుల సీనియర్ నాయకులు ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల అధ్యక్షులు కొండి రమేష్, మహాజన్ ఎంఎస్ మండల అధ్యక్షులు పసుల భద్రయ్య ఎల్‌హెచ్‌పిఎస్ మండల నాయకులు అజ్మీరా రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్ష విరమణ ...

మహాదేవపూర్ : మండల కేంద్రంలో ఏడ్రోజులుగా ప్రభుత్వం వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయాలని, ఆమోదింపజేసిన తర్వాతనే నియామకాలని విడుదల చేయాలని చేస్తున్న నిరసన కార్యక్రమాలు ఏడు రోజులు గడచిన తరుణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగకు మాజీ సమితి అధ్యక్షుడు ప్రేమానందం సోమవారం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. మైనార్టీ ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్ కూడా ఎమ్మార్పీఎస్ శ్రేణులకు నిమ్మరసం ఇచ్చి దీక్షని విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం, సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, బెల్లంపల్లి మల్లేష్, చకినారపు చందుచ, లింగాల కోటయ్య, లింగాల సుశాంత్, లింగాల సాగర్, బెల్లంపల్లి జాషువా, చింతకుంట్ల రాము, లింగాల నవీన్, చింతకుంట్ల సాయి, బొల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వారాంతపు అంగడి బహిరంగ వేలం

- **మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్**



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి తైబజార్ (గంపచిట్టి), భూపాలపల్లి వారంతపు అంగడి, జంగేడు, కాసింపల్లి వారాంతపు అంగడికి రాబోవు ఆర్థిక సంవత్సరం 2025-26 సంవత్సరానికి గాను బహిరంగ వార్షిక వేలం పాట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తెలిపారు. ఈ బహిరంగ వేలంపాటలో భూపాలపల్లి వారాంతపు అంగడి, జంగేడు, కాసింపల్లి వారంతపు అంగడి వేలంపాటకి ఎవరు ఆసక్తి చూపనందున వాయిదా వేసినట్టు తెలిపారు. వేలంపాటలో భాగంగా తై బజార్ (గంప చిట్టి)కి గాను వేలంపాట నిర్వహించగా 9మంది వేలం పాటలో పాల్గొన్నారు. తై బజార్ (గంప చిట్టి) ప్రారంభపు వేలంపాట రూ.4,50,131గాను వేలంపాట రూ. 8,66,000లకు తొగరి తిరుపతి అత్యధికంగా వేలంపాట పాడి తై బజార్ (గంప చెట్టిని) వేలంపాడారు. ఈ సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆమోదం తర్వాత తదుపరి కార్యాచరణ ఉంటుందని కమిషనర్ తెలిపారు. వీరి కాలపరిమితి 01ఏప్రిల్/2025 నుండి 31/మార్చి/2026 వరకు ఉంటుందన్నారు. ఈ బహిరంగ వేలం పాట కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రమేష్, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి భాస్కర్ పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్‌ని పునరుద్ధరించాలి

- **ప్రజావాణిలో సీపీఐ ఫిర్యాదు**



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి చెల్పూర్ నుండి భూపాలపల్లి వరకు సెంట్రల్ లైటింగ్ గత కొన్ని రోజులుగా వెలగటం లేదని, తక్షణమే దాన్ని మరమ్మత్తు చేసి పునరుద్ధరించాలని సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్‌కుమార్ తహసిల్దార్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. భూపాలపల్లి పట్టణంలోని చికెన్, మటన్ షాపులను వెంటనే కూరగాయల మార్కెట్‌కు తరలించాలని కోరారు. ప్రభుత్వం లక్షల రూపాయలతో కూరగాయల మార్కెట్‌లో చికెన్, మటన్ సెంటర్లకు పక్కా షాపులు నిర్మించినప్పటికీ నేటి వరకు ఏ ఒక్క షాపు కేటాయించకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. నిరుపయోగంగా ఉన్న షాపులను వెంటనే చికెన్, మటన్ సెంటర్‌లకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేముల శ్రీకాంత్,పసునూటి మహేష్,దొంతరబోయిన అజయ్,సాయి,రవి పాల్గొన్నారు.

ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం



మాజీ రాష్ట్రపతి, భారతదేశ అణుశాస్త్ర పితామహుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాంను ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాల ని మండల విద్యాశాఖ అధికారి విష్ణుమూర్తి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో కలామ్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్, ఇస్రో, డి ఆర్డిఎల్, డి ఆర్‌డిఓ, సంయుక్తంగా సోమవారం నిర్వహించిన వన్డే స్పేస్‌అండ్ డిఫెన్స్ ఎక్స్‌పోలో పీవీఆర్ పా ఠశాల నుండి 400 మంది విద్యార్థులు, వడిచర్ల మైమాస్టర్ స్కూల్ నుండి వందమంది విద్యార్థులు సుమారు 200 మంది తల్లిదం డ్రులు ఈ ప్రదర్శనను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈవో విష్ణుమూర్తి ఈ ప్రదర్శనలో విద్యార్థులు డీఆర్‌డీఓ వారు రూపొందించిన ఆకాష్, క్విక్ రియాక్షన్ సర్ఫేస్ ఎయిర్ మిస్సైల్, అస్త్ర, నాగ్ మిస్సైల్స్ , ఇస్రో రూపొందించిన సాటిలైట్ సిస్టమ్స్ జీఎస్ఎల్వీ 3, పిఎస్ఎల్వి, ఇన్శాట్- 3డీ, చంద్రయాన్ -1, ఆర్యభట్ట, జి ఎస్ ఎల్ వి 3, మంగళ్యాన్ , జి సాట్ 31, శాటిలైట్ లాంచ్ వెహికల్ 3, ఐ ఆర్ ఎన్ ఎస్ ఎస్ , రోహిణి సాటిలైట్ , చంద్రయాన్-2, చంద్రయాన్ -3 మొదలగు ఉపగ్రహాల గురించి విద్యార్థులు వివరించారు. విద్యార్థుల వివరణ తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ విద్యార్థులందరూ భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని గొప్ప సైంటిస్టులుగా ఎదగాలని కోరారు. మిస్సైల్స్ శాటిలైట్ ప్రదర్శన విద్యార్థులను తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలోపాఠశాల చైర్‌పర్సన్‌శ్రీలతరెడ్డి కరస్పాండెంట్, ప్రైవేట్ పాఠశాల జిల్లా అధ్యక్షులు పప్పు వెంకటరెడ్డి, మై మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఖదీర్ ఇస్రో కో-ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో విశ్రాంతి భవనం

- **పట్టింపు లేని ప్రజాప్రతినిధులు, అధికారులు**



నవతెలంగాణ-కొడకండ్ల

ఎంపీడీవో కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న విశ్రాంతి భవనం గదులకు కిటికీలకు తలుపులు లేకపోవడం విశ్రాంతి భవనం చుట్టుపక్కల పరిసర ప్రాంతం అపరిశుభ్రంగా దర్శనమిస్తుంది. ఏండ్ల తరబడిగా ప్రజాప్రతినిధుల పాలకవర్గాలు అధికారులు మారుతున్నారు తప్ప విశ్రాంతిభవన బాగోగులు చూసే నాధుడే కరువయ్యారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. సుమారుగా 70 గ్రామాలకు పైగా తాలూకా కేంద్రంగా ఉన్న కొడకండ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలకు వచ్చే జిల్లా ఉన్నతాధికారులతో పాటు మంత్రులు స్థానిక ఎమ్మెల్యే విశ్రాంతి తీసుకుంటారనే సంకల్పంతో అప్పటి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి స్వర్గీయ నెమురుగొమ్ముల యతిరాజారావు 1990లో అప్పటి మండల పరిషత్ అధ్యక్షుడు పేరం రాజలింగయ్యతో కలిసి నూతన విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. విశ్రాంతి భవనం నిర్మించి ఏండ్లు గడవడంతో దాని ఆలనా పాలన చూసేనాథుడే లేక పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలోని విశ్రాంతి భవనానికి నిధులు కేటాయించి మళ్లీ వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేయాలి.

విశ్రాంతి భవనానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ ఝాన్సీరెడ్డిలు స్పందించి తన ప్రత్యేక కోటా నిధుల నుండి విశ్రాంతి భవనానికి కేటాయించి మళ్లీ మండల కేంద్రంలో జిల్లా ఉన్నతాధికారులతో పాటు మంత్రులు స్థానిక శాసన సభ్యురాలు విశ్రాంతి తీసుకునేందుకు భవనాన్ని మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు విన్నపం.

గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-కొడకండ్ల



తాటి చెట్టు పై నుండి పడిన గీత కార్మికుడు వెలికట్ట వెంకన్న గాయాలైన సంఘటన మండలంలోని ఏడు నూతల గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి రోజువారీగా వెంకన్న తాటికల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలు జారి కింద పడడంతో గాయాలు కాగా అతని 108 లో హాస్పిటల్ తరలించినట్టు తెలిపారు.

ప్లాస్టిక్ సామాను వ్యాపారి ఇంట్లో చోరీ

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)



కాటారం మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో నివాసం ఉంటున్న బోల్లు రమేష్ ప్లాస్టిక్ సమాను వ్యాపారం చేసుకుం టున్నారు. గత వారం పాటు తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనం కోసం వెళ్లారు. తిరిగి ఇంటికి చేరుకోగా ఇంటి వెనుకాల డోర్ పగలకొట్టి దొంగలు ప్రవేశించి బీరువా డోర్ పగలకొట్టి విలువైన వస్తువులు బంగారు ఆభరణలు, నగదు దొంగలిచ్చారని బాధితుడు ఆరోపించాడు.

ఈ విషయం తెలుసుకున్న కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య బాధితుడి ఇంటికెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్థయాత్రలు, దూర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీ సులకు, చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆదర్శనగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్‌యాదవ్, ఉమ్మగాని రవి, గడ్డం కొమురయ్య, మరుపాక రాజు, బిరెల్లి మహేష్ పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ అన్యాయం

నవతెలంగాణ-గణపురం

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి స్పీకర్‌పై ఏక వచనంతో ఎక్కడ కూడా మాట్లాడలేదని, ఈ సస్పెన్షన్ అక్రమం,అన్యాయం అని కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగదీశ్‌రెడ్డి సభ సంప్రదాయాలు ఎక్కడ కూడా ఉల్లంగించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించినందుకు సస్పెండ్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు ఇదే నిదర్శనమని ఆరోపించారు. వెంటనే జగదీష్‌రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
మంగళవారం | మార్చి 18, 2025 | www.navatelangana.com

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

● అదనపు కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ కలెక్టరేట్‌లో లో బెస్ట్ అవైలబుల్ స్కూల్, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ఇబ్బంది పెట్టకూడదని, జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోకు వినతి పత్రం అందజేసినట్లు గిరిజన సంఘం జిల్లా నాయకులు కిషన్ నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో భూక్యా సారియానాయక్, మూడవ విజయ్, ధరావత్ శ్రీరామ్ నాయక్, కర్నావత్ బాలాజీ నాయక్, భాను పవన్ కుమార్, ధరావత్ నరేష్, భూక్య వరుణ్, అజ్మీరా వెంకన్ననాయక్, భూక్యా మంగీలాల్ నాయక్, సునావత్ విజయ్, మాలోతు రాందాస్, లావుడియా వెంకన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎదుట కాంట్రాక్టర్ల ధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపాలిటీ పనులు చేసిన కాంట్రాక్టర్లకు గత రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి బిల్లు కూడా చెల్లింపులు జరగలేదని అట్టి చెల్లింపులు ప్రభుత్వం స్పందించి వెంటనే చెల్లించాలని మహబూబాబాద్ మున్సిపాలిటీ ఎదురుగా మహబూబాబాద్ మున్సిపాలిటీ కాంట్రాక్టర్స్ లిఅసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు బోయినపల్లి లక్ష్మణరావు, మారనేని కిరణ్ లు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మహబూబాబాద్ మున్సిపాలిటీలో పనిచేసిన చిన్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ల జీవితం దుర్లభంగా మారిందని తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకునే విధంగా రూ.10 లక్షల లోపు ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే అసోసియేషన్ తరపున దశల వారిగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టర్లు కొమ్మరాజు ఉప్పలయ్య, మార్నేని రఘు, కేదాసు సుధాకర్, ఉపేందర్, రాజేష్, ఎల్లయ్య, ఆనంద్, సమ్మద్ రామకృష్ణారెడ్డి రావుల సతీష్ రెడ్డి, పిట్టల శ్రీకాంత్, ఆనంద్, అనిల్, రాందాస్, రాపోలు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

భీమునిపాదం జలపాతాన్ని పర్యటన కేంద్రంగా అభివృద్ధి చేయాలి

● అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్



నవతెలంగాణ-గూడూరు

భీముని పాదం జలపాతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అసెంబ్లీలో ప్రస్తావించారు. జీరో అవర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అవకాశం రావడంతో మండలంలోని సీతానాగారం గ్రామపంచాయతీ పరిధిలోని భీముని పాదం జలపాతం అభివృద్ధికి సంబంధించిన సమాచారాన్ని క్లుప్తంగా వివరించారు. మహబూబాబాద్ జిల్లాలో భీముని పాదం జలపాతం ప్రసిద్ధిగాంచిందని, జలపాతాన్ని తిలకించేందుకు హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, ప్రాంతాల నుండి పర్యటకులు వస్తూంటారని, అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పర్యటకులకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని, భూపతి పేట నుండి భీముని పాదం, లైన్ తండా, గూడూరు మండల కేంద్రానికి రోడ్డు విస్తరించి అభివృద్ధి చేయాలని కావలసిన నిధులు మంజూరు చేయాలని సూచించారు అలాగే గూడూరు అటో శాఖ కార్యాలయం పరిధిలో బుగ్గ చెల్లమ్మ ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 240 పక్షులు వలస వస్తాయని వాటికి విడుదుగా ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, అదేవిధంగా పులిమడుగు ప్రాంతంలో కూడా అభివృద్ధి చేసేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిధులు కేటాయించి గూడూరు ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయండి

● టీయూఎఫ్ ఐడీసీ చైర్మన్ నర్సింహారెడ్డికి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి వినతి



నవతెలంగాణ-తొర్రూర్:

తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాసాబ్ ట్యాంక్‌లోని డీసీ అండ్ సీపీ భవనంలో సోమవారం తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా తొర్రూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. .తొర్రూర్ మున్సిపాలిటీలో మౌళిక వసతుల మెరుగుదలకు తక్షణ నిధుల అవసరముందని తెలిపారు. రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, స్మార్ట్ లైటింగ్ వంటి అంశాల్లో మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరముందని వారు వివరించారు. ప్రజలకు మరింత మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను సేకరించి పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థనను టీయూఎఫ్ ఐడీసీ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, తొర్రూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే వీటిపై కార్యాచరణ రూపొందించి, అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభించేందుకు సహకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ "ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మేము నిరంతరం కృషి చేస్తున్నామని, మున్సిపాలిటీలో మౌళిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరామని తెలిపారు. చైర్మన్ స్పందన సంతోషకరంగా ఉందన్నారు. త్వరలోనే అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభమవుతాయని విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు.

19న కేవీపీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం



● జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఈనెల 19న పెరమాండ్ల జగన్నాథ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సమావేశాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తెలిపారు. సోమవారం కేసముద్రం మండల కమిటీ సమావేశంలో రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా కుల వివక్ష అంటరానితనం గ్రామాలలో ప్రత్యక్షంగా, పట్టణాలలో పరోక్షంగా కొనసాగుతుందని, ఈవివక్షపై ప్రతిఘటన పోరాటాలకు నేటి తరం సిద్ధం కావాలని రామ్మూర్తి పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెల మహనీయుల మాసంగా ప్రకటించుకుని కుల వివక్షపై జరుగుతున్న ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. నేటికీ అనేక గ్రామాలలో దళితులకు గుడి ప్రవేశం లేదని, ప్రభుత్వ పాఠశాలలో దళితులు మధ్యాహ్న భోజనం వండితే తినకపోవడం, పట్టణ ప్రాంతాలలో దళితులకు ఇండ్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. నేటికీ కుల వివక్షత అంటరానితనం అనేక రూపాలలో కొనసాగుతుందని వీటిని పారద్రోలడానికి ఉన్న చట్టాలు జీవోలు, రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడం లేదన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగాకేవీపీఎస్ ప్రకటించి పూలే, అంబేద్కర్ జన జాతర జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. ఈసమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, తులసీ, మొగ్గ వెంకన్న, బాధ వెంకన్న, మేకల మురళి, భిక్షపతి, గుండెల శారద, బొంతర బోయిన సరిత, పొన్నాల జ్యోతి, గంద్రకోటి స్వప్న, కాగిత ఉమా, గొడుగు మునిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో





నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారితో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయపరుస్తూ దరఖాస్తు దారులకు దిశా, నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈసోమవారం ఈవిధంగా వివిధ శాఖల కు చెందిన 69 మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనారాజు, డీసీవో వెంకటేశ్వర్లు, సీపీవో సుబ్బారావు, ఎడీ సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

● రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి

24-25, రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలని జిల్లాలో 432 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల సన్నాహక సమావేశం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు,. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ రానున్న మాసం నుండి ప్రారంభం కానున్న రబి ధాన్యం కొనుగోళ్లకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీలలో ఇప్పటికే కేటాయించిన కేంద్రాల నిర్వహణకు తగిన విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎల్రక్టానిక్ పరికరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, వేసవి నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఆలస్యం కాకుండా చూడాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసమీక్ష సమావేశంలో తొర్రూర్, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్‌రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్, డీఎస్సీ తిరుపతిరావు, డీఎం కృష్ణవేణి, డీహెచ్‌వో మారియన్న, డీఎంవో వెంకటేశ్వర్, మెప్మా పీడీ విజయ, ఎల్‌డీఎం మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సాయి చరణ్, సంబంధిత మార్కెట్ కమిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



● సీఐటీయూ ఆధ్వర్యంలో మహాధర్నా

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాక్షిగా అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మానుకోట తహసీల్ కార్యాలయం ఎదుట 48 గంటల మహాధర్నా, వంటవార్పు కార్యక్రమం చేపట్టారు. పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బెస్త సంపూర్ణ, దారా స్నేహ బిందు, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు కుంట ఉపేందర్ లు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యేలకు, మంత్రులకు అనేక వినతిపత్రాలు ఇచ్చిన కాని ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అందుకే అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 17,18 తేదీలలో 48 గంటల మహా ధర్నా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో, రాత్రి బస, వంటవార్పు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, ఎన్నికల ముందు ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసమస్యల పరిష్కారం కోసం పెద్దఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పగిడి పాల తిరుపతమ్మ, స్వరూప, నీలా, లలిత, ధనలక్ష్మి, మంగ, శైలజ, ఉమా, వీరలక్ష్మి ,జ్యోతి, పద్మ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 20న కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మొలక మురళి అధ్యక్షతన సోమవారం చలో కలెక్టరేట్ ధర్నా కరపత్రవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం, మండల అధ్యక్షులు మొలక మురళిలు మాట్లాడుతూ జిల్లాలోని 80 వేల మంది కార్మికులు సంక్షేమ బోర్డులు, సభ్యులుగా 35,000 మంది 2009 నుండి ఇప్పటివరకు అర్హులైనటువంటి కార్మికులు రెన్యూవల్ అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆన్‌లైన్ సర్వీసులు సక్రమంగా పనిచేయకుండా ఎనిమిది నెలల నుండి కార్మికులు పని దినాలు పోగొట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రు.35 వేల కార్డులు రెన్యూవల్ చెయాలని అనేకసార్లు పైఅధికారులకు మెమోరాండం, వినతి పత్రాలు ఇవ్వగా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు. పెండింగ్ క్లెమ్‌లు వెంటనే విడుదల చేయాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలని తదితర పది డిమాండ్లతో మార్చి 20వతేదీన జరిగే ధర్నాను విజయవంతం చేయాలని, మండలంలోని బిల్డింగ్ రంగాలలో పని చేస్తున్నటువంటి కార్మికులు ఒకరోజు పని మానేసి ధర్నాలో పాల్గొనాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుంజపొడుగు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు నెలకుర్తి ఉప్పలయ్య, ముప్పరవి, మండల శాఖ కార్యదర్శి, పొడుగంటి రామ్మూర్తి, గ్రామాల అధ్యక్షులు మేకల వెంకన్న, దాసరి ఎల్లయ్య, కొండబోయిన వెంకన్న, రాజులింగాల వెంకన్న, ఇమ్రాన్, మహేష్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అభినందనీయం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎస్ఎఫ్ఐ సంఘం పోరాటాలే కాకుండా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని జీసీడీవో విజయకుమారి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణిలు అన్నారు. ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. అనంతరం వారు ఎస్ఎఫ్ఐ నాయకులు తో కలిసి ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు.. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో విద్యార్థులు ఇష్టపడి చదివి 10వ తరగతి ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నాలుగు వేల మంది పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. 4000 మందిలో నుంచి జిల్లా స్థాయికి వందమంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బసు, జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి, పట్టణ కార్యదర్శి గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు వీరేందర్, సురేష్, మనోజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల్లోని మేధో సంపత్తిని వెలికి తీయాలి

● ఎస్‌సీఈఆర్‌టీ సభ్యులు సయ్యద్ మతిన్ మహమ్మద్



నవతెలంగాణ-పెద్దవంగర:

నాణ్యమైన విద్యను బోధిస్తూ విద్యార్థుల్లో దాగివున్న మేధోసంపత్తిని వెలికితీయడానికి ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక చొరవ చూపాలని ఎస్‌సీఈఆర్‌టీ సభ్యులు సయ్యద్ మతిన్ మహమ్మద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, చిన్నవంగర లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. వారు ప్రార్థన సమయానికి పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, పలు రికార్డులను రిజిస్టర్లు, పాఠశాలల నిర్వహణ తీరును పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన సిలబస్ గురించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు ఎంఈవో బుధారపు శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ త్వరలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని విద్యార్థులు భయాన్ని వీడి పూర్తిస్థాయిలో పరీక్షలకు సంసిద్ధులు కావాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందజేస్తున్న భోజన సదుపాయాలను, మధ్యాహ్నం భోజనాన్ని, కూరలను పరిశీలించారు. రుచి, శుచి, శుభ్రత పాటించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి గంగారపు స్రవంతికి సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు సదయ్య, శ్రీధర్, సువర్ణ, హైమా, ప్రభాకర్, కవిరాజు, ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను కాపాడుకోవాలి

● లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దవంగర:

అంతరించిపోతున్న ప్రాచీన కళలు, కళారూపాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెద్దవంగర లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 16 న మడికొండ లోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో లయన్స్ ఇంటర్నేషనల్ తొమ్మిదవ జిల్లా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పెద్దవంగర లయన్స్ క్లబ్ నుండి రాణి రుద్రమదేవి జీవిత చరిత్ర, ఆమె విన్యాసాలు చిత్రీకరించి వీడియో ప్రజెంటేషన్ చేశారు. రాణి రుద్రమదేవిగా లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఏదునూరి రేణుక, సైన్యాధ్యక్షులుగా గట్ల లక్ష్మీనారాయణ, రాపోలు శ్రీనివాస్, పూర్వ కార్యదర్శి ఎర్ర వెంకన్న, ఏదునూరి శ్రీనివాస్‌లు వ్యవహరించి అలరించారు. వీరి నటన పలువురిని ఆకట్టుకుంది. ప్రాచీన కళలను వెలికి తీయడం, సందేశాత్మక మెసేజ్ ఇవ్వడం పట్ల తమ నటనకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతి లభించిందని శ్రీనివాస్ తెలిపారు. గతంలో ప్రాచీన కళలు, కళారూపాలకు ఎంతో ప్రాచుర్యం ఉండేదని, పూర్వ కాలంలో పౌరాణిక నాటకాలు, ఒగ్గుకథలు, గ్రామీణ కళాప్రదర్శనలను ప్రజలు ఆదరించేవారని తెలిపారు. సాంకేతిక విప్లవంతో ఆయాకళలు, నాటకాలకు ఆదరణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.



64 జీవో నెంబర్‌ను వెంటనే నిలిపి వేయాలి

● సమ్మెను ప్రారంభించిన సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-గార్ల:

గిరిజన ఆశ్రమ పాఠశాలలో డైలీ వైజ్‌గా విద్యార్థులకు వంట చేస్తున్న ఓట్ సోర్సింగ్ కార్మికులకు జీవో 64ను నిలుపుదల చేసి, పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గిరిజన హాస్టల్‌లో డైలీ వైజ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్ డైలీ వేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్‌సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఆశ్రమ పాఠశాల వద్ద సోమవారం సమ్మెను ప్రారంభించారు. ఈసమ్మెకు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న జీవో 64ను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేస్తుండటం వలన డైలీ వైజ్ కార్మికులకు వేతనాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న పదవతరగతి విద్యార్థులు, ఇతర విద్యార్థుల పరీక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం డైలీ వేజ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసమ్మెలో గార్ల, ఇర్సులాపురం, బయ్యారం మండలాలకు చెందిన కార్మికులు బి.వీరన్న, ఈ.సత్యం, కె.నరసింహారావు, బాబురావు, సీతారాములు, వెంకన్న, శోభారాణి, లక్ష్మి, సూరమ్మ, తిరుపతమ్మ, శేఖర్, నవీన్, రమణ, పార్వతీ, ఝాన్సీ, తార తదితరులు ఉన్నారు.

నేటి జిల్లా మహా సభలను జయప్రదం చేయండి

● సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి



నవతెలంగాణ-బయ్యారం:

ఈనెల 18న ఏఐకేఎస్ రైతు సంఘం జిల్లా 3వ మహా సభలను బయ్యారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగు తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆకాల యేటి పరివాహక ప్రాంతంలో ఉన్న రైతులందరికీ శ్రీరామ్ సాగర్ నీటి ద్వారా పాకాల యేటికి నీటిని మళ్లించాలని, పంటలన్ని ఎండకి ఎండిపోతున్నాయని పశువులు తాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. నేడు రైతులందరూ ఆందోళనలో ఉన్నారని, పెట్టిన పెట్టుబడి అంతా మట్టి పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున సంబంధిత అధికారులు పాకాల యేటికీ శ్రీరామ్ సాగర్ నీటిని విడుదల చేసి రైతులకు అండగా ఉండాలని ఆయన కోరారు. లేని ఎడల రైతులందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న రుణ మాఫీలను విడుదల చేయాలని, రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు బయ్యారం మండల కేంద్రంలో జరగబోయే రైతు సంఘం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని రైతులందరికీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, కళింగ రెడ్డి, నాదెండ్ల పద్మ, మందనపు రాజు, కైలా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అభ్యసన ఫలితాలు సాధించేలా బోధన చేయాలి


● ఎస్‌సీఈఆర్‌టీ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎస్ఎం మహమ్మద్

నవతెలంగాణ-తొర్రూర్

ప్రిన్సిపల్ సెక్రెటరీ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారం ఎస్‌సీఈ ఆర్‌టీ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎస్ఎం మహమ్మద్ సోమవారం పెద్ద వంగర, తొర్రూర్, నెల్లికుదురు , మహబూబాబాద్ మండలంలోని ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ పెద్ద వంగర, అమ్మాపురం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను, ఈజీఎంఎస్ నెల్లికుదురు కస్తూరిబా గాంధీ పాఠశాల మహబూబాబాద్ సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి మార్గ నిర్దేశం చేశారు. విద్యార్థులందరు అభ్యసన ఫలితాలు (లర్నింగ్ అవుట్ కమ్స్) సాధించేలా ప్రణాళిక బద్ధమైన బోధన చేయాలని, బోధన అభ్యసన ప్రక్రియలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను ఉపయోగించాలని, పాఠశాల లైబ్రరీ ఇటీవల ప్రారంభించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సమర్థవంతంగా ఉపయోగించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు బోధన అభ్యసన ప్రక్రియను అమలు చేయడంలో తనదైన ప్రత్యేక శైలి కలిగి ఉండాలని కోరారు. అన్ని పాఠశాలల ఉపాధ్యాయులందరూ ఒక రోల్ మోడల్‌గా ఉండేలా పనిచేయాలని కోరారు. అదేవిధంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ప్రతి పాఠ్యాంశం పట్ల అవగాహన ఉండాలని, ప్రశ్నాపత్రంలో ఏఅకాడమిక్ స్టాండర్డ్స్ ఉపయోగించి ప్రశ్నలు తయారు చేస్తారో వాటి పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు రాయబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య, శ్రీనివాస్, జిల్లా కో-ఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్, జీసీడీవో విజయ కుమారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్చికి కనీస ధర రూ:28 వేలకు కొనుగోలు చేయాలి

● సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



నవతెలంగాణ-మరిపెడ

మిర్చి కింటాకు రూ.28 వేల మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో బాలకృష్ణ పాల్గొని మాట్లాడారు. మిర్చి రైతులు అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో మిర్చి రైతుకి కనీసం మద్దతు ధర దక్కక రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కావున మిర్చి కనీస ధర రూ.28 వేలు ప్రకటించి మిర్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా మరిపెడలో అన్ని గ్రామాలలో రబీ సీజన్‌లో వరి పంట చేతికొచ్చే సమయంలో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని, అధికారులు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఎస్సారెస్పీ నీటి ద్వారామరిపెడ మండలానికి విడుదల చేసి అన్ని గ్రామాల్లోని చెరువులను నింపి పంటలను కాపాడాలని, రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎండీ.అబ్దుల్ రషీద్, పట్టణ కార్యదర్శి అంజి, నారాయణ, బద్రు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం మార్చి 18, 2025 www.navatelangana.com

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి



నవతెలంగాణ-తాడ్వాయి

అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన సోమవారం సాయంత్రం ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాటాపూర్ గ్రామం బెస్తగుంపుకు చెందిన కొంకతి లక్ష్మయ్య-ఎల్లమ్మల కూతురు "మునిగల ఈశ్వరి (34) 13ఏండ్ల క్రితం మణుగూరు మండలలోని ఓ గ్రామంలో మునిగల సూర్యనారాయణతో వివాహం జరిగింది. భర్తతో మనస్పర్ధలు రావడంతో చిన్న కొడుకును తీసుకొని వచ్చి తల్లి గారి ఇంటి వద్దనే కాటాపూర్‌లోనే పదేండ్లుగా జీవనం కొనసాగిస్తుంది. అప్పులు ఉండడంతో కాటాపూర్‌ల్లోని బెస్తగుంపులో ఉన్న ఇల్లును అమ్ముకొని కాటాపూర్ ఎస్సీ కాలనీలో ఒకరి ఇంట్లో ఉంటుంది. అకస్మాత్తుగా ఆ ఇంట్లో ఆమె ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. కాగా ఆమెకు ఒంటిపైన గాయాలు ఉన్నట్లు సమాచారం. మహిళల శరీరంపై గాయాలు ఉండటంతో అనుమానస్పదంగా మారింది. స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నారు.పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మహిళ ఉరి వేసుకొని మృతి చెందిందా, ఎవరైనా చంపి ఉరి వేశారా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గ్రంథాలయం ప్రారభమెప్పుడో..?

నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోని భవనం

ఎదురు చూస్తున్న పాఠకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలోని మండల తహసీల్దార్ కార్యాలయం ప్రక్కన నూతనంగా నిర్మాణం చేపట్టిన గ్రంథాలయ భవన నిర్మాణ పనులు పూర్తి చేసుకోని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మోక్షం కలగడం లేదు. గ్రంథాలయ భవన నిర్మాణం కోసం ఏఎప్‌బిడబ్ల్యూ నుంచి ప్రభుత్వం రూ.25 లక్షల నిధులను మంజూరు చేసింది.గత 2024 సంవత్సరం మార్చి నెలలో పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. మూడు నెలల క్రితమే భవన నిర్మాణం పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. కానీ ప్రారంభానికి మోక్షం కలగడం లేదని పాఠకులు వాపోతున్నారు.

35ఏళ్లుగా ఇరుకు గదిలో ఇక్కట్లు...

1989 సంవత్సరం నుంచి తాడిచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలోని ఓ ఇరుకు గదిలోనే ఏళ్లుగా గ్రంథాలయం సేవలు ఇప్పటి వరకు కొనసాగు తున్నాయి. దీంతో నిరుద్యోగులు, విద్యార్థులు, పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి వచ్చిన పాఠకులు స్థలం లేక గ్రామ పంచాయతీ ఆవరణలో ఆరుబైట కూర్చోని చదువుకునే పరిస్థితి. ప్రస్తుతం కొత్త భవనం పనులు పూర్తి చేసుకోని అందుబాటులోకి రానునండటంతో పాఠకులు నిరుద్యో గులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఫోక్సో కేసులో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష

నవతెలంగాణ-గణపురం

మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను వేధించగా ఫోక్సో కేసులో సోమవారం భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు ఇద్దరికి ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా విధించినట్టు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. దుబ్బపెల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన మోతె రవీందర్ 2020లో వెంట పడుతూ వేధించేవాడు అన్నారు. సదరు మైనర్ బాలిక ఈ విషయం తన తల్లిదండ్రులకు చెప్పగా పెద్ద మనుసుల వద్దకు పిలిచినా నిందితుడు రాకుండా తన భార్య మోతె సునీత మైనర్ బాలికను ఆమె తల్లిదండ్రులను భూతులు తిట్టి కొట్టగా మైనర్ బాలిక తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అప్పటి ఎస్‌హెచ్‌ఓగా ఉన్న హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ పోక్సోకేసు నమోదు చేయగా అప్పటి ఎస్సై సత్యనారాయణ రాజు నిందితులపై సరైన సాక్ష్యాధారాలలో కోర్టులో చార్జ్‌షీట్ ఫైల్ చేశాడన్నారు. ఈ కేసులో ఫోక్స్ కోర్టు స్పెషల్ పిపిఎస్ విష్ణువర్ధన్‌రావు వాదనలు వినిపించగా. ప్రస్తుత సిఐ మల్లేష్, ఎస్సై ఆర్ అశోక్ ఆధ్వర్యంలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఏఎస్ఐ కోర్టు కానిస్టేబుల్ స్వేత సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.నిందితులు ఇద్దరిపై నేరం రుజువు అయినందున, వారికి జైలు శిక్షతో పాటు రవీందర్‌కు రూ.4500, సునీతకు రూ.1500 జరిమానా విధించినట్టు ఎస్సై తెలిపారు.

ప్రజావాణిలో భూసమస్యపై దరఖాస్తు

నవతెలంగాణ-మహదేవపూర్


స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రజావాణిలో భూ సమస్య పరిష్కారం కోసం ఒకే ఒక దరఖాస్తు వచ్చినట్టు డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుష్మిత, అగ్రికల్చర్ అధికారి సుప్రజ్యోతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, ఎంపీఓ ప్రసాద్, ఏపీఎం రవీందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, విద్యుత్ ఏఈ శ్రీకాంత్,కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వేసవిలో కూలీలు, కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్య ప్రోగ్రాం ఆఫీసర్, కొడిశల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్

నవతెలంగాణ-తాడ్వాయి





వేసవి సీజన్ ప్రారంభంలోనే ఎండలు మండ పోతున్నాయి. ఉష్ణోగ్రతలు 38డిగ్రీలు దాటుతుంది. ప్రజలు ఎండ వేడిని తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతు న్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురై వాంతులు, విరోచనాలతో అస్వస్థకు గురయ్యే అవకాశ ముంది. ముందస్తు చర్యలు తీసుకోవాలని, లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతే ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చు అని ఇలా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచిస్తున్నారు. వేసవిలో తీసుకోవ్వాల్సిన జాగ్రత్తలపై సోమవారం 'నవతెలంగాణ'తో ప్రత్యేక ఇంటర్వ్యూ.

వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశాం

వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశాం. వడదెబ్బ బారిన పడ కుండా ఉండడానికి తీసు కోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో ప్రచారం చేస్తూ, ప్రజల్లో, కూలీలు, కార్మికులు, విద్యార్థులలో అవగాహన తీసుకొచ్చేందుకు కషి చేస్తున్నాం. ప్రచార కరపత్రాలు పంపిణీ చేసాం. సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్ల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

తల, శరీరానికి ఎండ తగలకుండా చూసుకోవాలి

కూలీలు, కార్మికులు చల్లగా ఉండే సమయాల్లోనే పనులు చేయాలి ఉదయం 10గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లాలి. మంచి నీటితో పాటు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం తాగాలి. బయటకు వెళ్ళినప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర సేవలు

ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆర్ ఎల్, ఎన్ఎస్ఎస్ గ్లూకోజ్ బాటిల్ అందుబాటులో ఉన్నాయి. అత్యవసరమైన మాత్రలు నిల్వ ఉన్నాయి. ప్రతి ప్రాథమిక కేంద్రంలో అత్యవసర సేవలు అందుతాయి. అంత కాకుండా మంగపేట, ఏటూరు నాగారం, వాజేడు, పేరూరు హాట్ స్పాట్ ప్రాంతాలలో మిరప తోటలలో, ఇసుక ర్యాంపుల వద్ద పనిచేసే కూలీలకు తొందరగా వడదెబ్బ కలిగే అవకాశం ఉన్నందున వీరికి ప్రతి రోజు ఆశలు ఏఎన్ ఎంలు అందుబాటులో ఉంటారు. వారానికి రెండుసార్లు మెడికల్ ఆఫీసర్లు వచ్చి పరిశీలించే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎండ దెబ్బ తగిలిన వ్యక్తులకు హానికలకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి

వేసేవిలో చిన్న పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలి. చికెన్ ఫాక్స్, మీజిల్స్ వ్యాధులు వస్తుంటాయి. వారు ఎండలో ఎక్కువగా ఆటలు ఆడకుండా బయట తిరగకుండా చూసుకోవాలి.

పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ-ములుగు

మార్చి 21వ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లాలోని 21 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జీ పాణిని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం డిఇఓ మాట్లాడుతూ జిల్లాలో 3134 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు, దీనికిగాను 21పరీక్షా కేంద్రాలలో 21 చీఫ్ సూపర్డెంట్లు, 21 డిపార్మెంటల్ ఆఫీసర్లను నియమించగా సుమారు 170 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు ఏర్పాటు చేసినట్లు వారు తెలి పారు. ఈ విద్యా సంవత్సరం నూతనంగా విద్యార్థులకు 24పేజీల ఆన్సర్ బుక్‌లెట్ అందజే యడం జరుగుతుందని, ఫిజిక్స్, బయా లజీ పరీక్షలకు 12 పేజీల బుక్ లెట్ అందజేయడం జరుగు తుందని తెలిపారు. విద్యార్థులకి వార్షిక పరీక్షా సమ యంలో అందించే ఓఎంఆర్ షీట్‌పై అవగాహన కోసం ప్రీఫైనల్ సమయంలో 2 పరీక్షలకు ఓఎంఆర్ షీట్ అంద జేసి అభ్యాసం చేయించినట్టు వారు తెలిపారు.



పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి : ఏసిజిఇ జయదేవ్

పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపర్డెంట్, డిపార్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా ఉండాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని వారు అన్నారు. పరీక్షల సమయంలో నిబంధనల మేరకు విద్యార్థులకు ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షా కేంద్రం నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి సహ కారంతో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధంగా ఉంటారని, ఆర్టీసీ డిపార్మెంట్ వారు పరీక్షా సమయానికి గంట ముందు, అనంతరం బస్సులు అందుబాటులో ఉండేట్లుగా చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. విద్యార్థులు ముందస్తుగా హాల్ టికెట్లు ప్రధానోపాధ్యాయుల వద్ద తీసుకొని ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని సందర్శించాలని, ప్రతిరోజు పరీక్షకు గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-చిట్యాల

మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొత్తపేట గ్రామంలో జరిగింది. ఎస్సై శ్రవణ్‌కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మేకల కొమురయ్య తన కొడుకు మేకల చందు(23) ఈ నెల 11న తమ మిరప తోటలో పని చేస్తుండగా చదువుకుంటే ఎండలో పని చేసే వాడివా అని మందలించగా మన స్థాపానికి గురై గడ్డి మందుతాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులు హన్మ కొండలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విష మించి మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రవణ్ కుమార్ తెలిపారు.

20వ తేదీన వేలంపాట

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని మందరగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానం శ్రీరామనవమి సందర్భంగా లడ్డు, పులిహోర, కొబ్బరి కాయలు, పూజ సామాగ్రి అమ్ముకోవడానికి ఈ నెల 20న మహదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 11గంటలకు సీల్డ్ కవర్ కం వేలంపాట ఉంటుందని దేవస్థానం పూజారి తిరునగిరి నవీన్‌చారి సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఆసక్తికరవారు వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

పేదలకు అండగా మంత్రి 'దుద్దిళ్ల'

బాధితుడికి రూ.2లక్షల ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

పేదలకు అండగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నిలుస్తున్నారు. మహా ముత్తారం మండ లంలోని వజినిపల్లి గ్రామానికి చెందిన మొగిలి ప్రవీణ్ అనారోగ్యానికి గురికాగా శ్రీధర్ బాబు రూ.2లక్షల ఎల్‌వోసీని మంజూ రు చేయించారు. నిమ్స ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రవీణ్‌కు మంత్రి సహాయకులు సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్‌వోసీని అంద జేశారు. దీంతో ప్రవీణ్ కుటుంబ సభ్యులు శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

రేణుక ఎల్లమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ తల్లి గుడిలో సోమవారం దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరయ్యాయని, త్వరగా గుడి నిర్మాణం పూర్తి చేయాలన్నారు.

ఎన్‌టీఆర్‌నగర్‌లో మహిళల ఆందోళన

నవతెలంగాణ-డెస్క్



ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్‌టీఆర్ నగర్‌లో సోమవారం స్థానిక మహిళలు ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక మహిళలు పిట్ట సరస్వతి, నాగలక్ష్మి తదితరులు మాట్లా డుతూ ఎన్‌టీఆర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడుప మహేష్ నుండి తమకు రావలసిన డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీకి చెందిన మహేష్ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేశాడని ఆరోపించారు. తమ డబ్బులు తమకు ఇవ్వాలని మహేష్‌ని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. కాబట్టి స్థానిక ఎమ్మెల్యే, పార్టీ పెద్దలు జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన చాట్ల ఎల్లయ్య-యాకమ్మ దంపతుల కుమారుడు సందీప్-రవళి దంపతుల వివాహ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, సంజయ్‌కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్, సుధీర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలకొండ కృష్ణమూర్తిశర్మ, నాయకులు కోట అశోక్ యాదవ్, బొమ్మరబోయిన కొమురయ్య, బెల్లంకొండ సోమనర్సయ్య, కమ్మగాని అశోక్, తాండల సోమన్న, గాదెరాజు యాకయ్య, కాసోజు వెంకటప్పయ్య, కాసోజు సోమన్న, మంకాల దయాకర్, గద్దల ఎల్లయ్య గద్దల యాకుబ్ తదితరులు ఉన్నారు.

వరంగల్

పన్నుల సేకరణలో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించండి

- నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని అంకిత భావంతో సాధించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం మేయర్ బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి 2024-25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల సేకరణ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని, రంజాన్ పండుగ సందర్భంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాట్లపై సమీక్షించి వేగవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్‌లు పన్నుల సేకరణ పై సర్కిళ్ల వారీగా సమీక్షిస్తూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ 118.06 కోట్ల సేకరణ లక్ష్యం కాగా ఇప్పటివరకు 51 శాతంతో రూ. 60.17 కోట్లు సేకరించడం జరిగిందని, నీటి పన్ను లక్ష్యం రూ 30.18 కోట్లు కాగా, కేవలం రూ. 79 లక్షల సేకరించడం జరిగిందన్నారు. పన్నుల వసూళ్లకు కేవలం పక్షం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, కనీసం 85 శాతం పన్నుల సేకరణే లక్ష్యంగా అంకిత భావంతో సమష్టిగా కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఇన్‌ఛార్జ్ సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్‌లు రవీందర్, ప్రసన్నరాణి, రాజేశ్వర్, టాక్సేషన్ ఆఫీసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- నాన్-గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భూక్య కస్నానాయక్

నవతెలంగాణ-పర్వతగిరి



ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్-గెజిటెడ్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య కస్నానాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అసెంబ్లీలో ఉద్యోగుల డీఎలు, పెండింగ్ బిల్లుల గురించి అడుగవద్దని, వేతనాలు 1 తేదీన ఇవ్వడమే గగనంగా ఉందని, అదికూడా రిజర్వ్ బ్యాంక్‌లచే బదులు తీసుకొని ఇస్తున్నామని స్పష్టంగా చెప్పినాకూడా మన ఉద్యోగ సంఘాల జేఏసీ అని చెప్పుకునే నాయకులు, చైర్మన్‌లు ఇప్పుడు ఏం చేస్తున్నారని, ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్‌ల సంఘాలతో సమన్వయం చేసుకొని ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్లులు, పీఆర్‌సీ ఫిట్‌మెంట్,ఇతర బిల్లులు, జీపీఎఫ్ లోన్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావలసిన అన్ని బిల్లుల గురించి కూడా పునరాలోచించి అన్ని బిల్లులు ఇప్పించాలని కోరారు.

వైభవంగా స్వామి వారి కళ్యాణం

- శిలా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠలు, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీదూడల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల కార్యక్రమాలలో భాగంగా వేడుకలు సోమవారం నాటికి మూడవరోజుకు చేరుకున్నాయి. ఈవేడుకలు వేద మంత్రాలతో వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శిలా మూర్తుల విగ్రహ ప్రతిష్ఠలు, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు, స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ, ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.

మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి

- ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌ఛార్జ్ బిర్రు మహేందర్


నవతెలంగాణ-పర్వతగిరి



ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉన్నామని మాయ మాటలు చెబుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేస్తున్నారని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈకార్యక్రమంలో బాగంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ బిర్రు మహేందర్ హాజరై మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపులు ఎబీసీడీగా వర్గీకరణ చేసి జనాభా దామాషా ప్రకారం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్, కట్కూరి వెంకట్, సంస్కృతి కళామండలి నాయకులు గడ్డం నరహరి, చిందు హక్కుల మండల అధ్యక్షులు చిన్నపెల్లి శ్రావణ్, పసుల కుమార్, మంద అనిత, స్వామి, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నెక్కొండ



ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నెక్కొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరాయి. శాసనసభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి విస్మరించడం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న శాసనసభలోని వర్గీకరణ చేపట్టి చట్టబద్ధత చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న డిమాండ్ చేశారు. అలాగే మాదిగ ఎమ్మెల్యేలకు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవీ ఇవ్వాలని, ఉద్యోగ నియమాకాలు నిలిపివేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చెరుకు వెంకటాద్రి, మండల సహాయ కార్యదర్శి తడుగుల జనార్ధన్, కార్యకర్తలు మైదం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

చదువే ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది

- శంతన్ రామరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

నవతెలంగాణ-మహబూబాబాద్



చదువే మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు అన్నారు. సోమవారం శనిగపురం జిల్లాపరిషత్ హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాశరథి శ్రీధర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శంతన్ రామరాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళికవసతుల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. శనిగపురం పాఠశాలలో గతేడాది పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం విజయం సాధించడం గొప్పవిషయమన్నారు. జిల్లాలో ఎక్కడాలేని విధంగా విద్యార్థులకు జూమ్ క్లాసుల ద్వారా ఉదయం 4 గంటలకే నిద్రలేపి స్టడీ క్లాసులు నిర్వహించడం విద్యార్థులపట్ల ఉపాధ్యాయుల చిత్తశుద్ధిని తెలుయజేస్తోందని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు సమయపాలన, ఆర్థిక క్రమశిక్షణ లాంటి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా తల్లిదండ్రుల కలలను, చదువు చెప్పిన గురువుల గౌరవాన్ని, మన ఆశయాలను నిజం చేసుకోవచ్చని హితవు పలికారు. అనంతరం నూరురుశాతం హాజరుపట్టిక సాధించిన విద్యార్థులకు జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.ఐదువేల పారితోషకం ప్రకటించారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది జి.వెంకన్న, చాగంటి ప్రభాకర్, బి.వెంకన్న, చైతన్య, పర్వతాలు, మంజులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాకవి జయరాజ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రముఖ వాగ్గేయకారుడు, ప్రజాకవి గోడిశాల జయరాజ్‌ను మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురం అంజయ్య-సుభాషిని దంపతులు ఘనంగా సన్మానించారు.య సోమవారం ఘనపురం అంజయ్య దంపతుల పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపడానికి జయరాజు ఉదయం అంజయ్య గృహానికి వెళ్లారు. ఈసందర్భంగా అంజయ్య దంపతులు జయరాజ్‌కు ఘనంగా స్వాగతం పలికారు తన చిన్ననాటి మిత్రుడు, సహచర ఉద్యమ నాయకుడు ప్రజాకవి జయరాజ్‌ను అంజయ్య దంపతులు శాలువాతో బట్టలు పెట్టి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి విద్యార్థి ఉద్యమం నుంచి నాకు అత్యంత ఆప్తులు ఘణపురపు కుటుంబం వారు ఆ రోజుల్లోనే ఆదర్శ వివాహం చేసుకొని ఎంతోమందికి ప్రేరణ కల్పించాంన్నారు. కడు పేదరికం నుంచి వచ్చి ఈరోజు ఒక ఉన్నతమైన స్థాయిలో ఉన్నారంటే వారు చేసినటువంటి కృషి ఎంతో గొప్పదన్నారు.

నేను ఎవరు భూమి ఆక్రమించ లేదు..

- రాజకీయ లబ్ధి కోసమే తనపై ఆరోపణలు
- గుండెపుడి మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ



నేను ఎవరు భూమిని ఆక్రమించుకోలేదని పూర్వం కాలం నుండే ఆభూమి మాకు పట్టా ఉందని, గ్రామంలో ఒకరిద్దరు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, తాను ఎవరి భూమిని కబ్జా చేయలేదని గుండెపుడి మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి వివరణ ఇచ్చారు. తనపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సోమవారం ఆయన మీడియా ముఖంగా స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో భూమిని చూపిస్తూ కబ్జా చేస్తున్నట్లు ఆరోపించిన సర్వే నెం 2లో ఉన్న సుమారు 2.26ఎకరాల భూమి తమ కుటుంబ సభ్యుల పేరుతో అనువంశిక పట్టా ఉందన్నారు. సదరు భూమిలో 23 గుంటలు 2004లో వీరన్నకు విక్రయించానని, గతేడాది సదరు భూమిని ఆ రైతుకు చేసి, మిగిలిన భూమిని చదును చేస్తుండగా తనపై గిట్టని వారు కబ్జాగా చూపిస్తూ ఆరోపణలు చేస్తున్నారన్నారని ఆయన ఆవేదన చెందారు. ఈమేరకు రెవెన్యూ, పోలీసు శాఖ వారికి ఫిర్యాదు చేశామని వారు కూడా స్పష్టం చేశారని, అధికారులే భూకబ్జా జరిగిందో లేదో అన్నది స్పష్టం చేస్తారన్నారు. ఆయన వెంట సుధీర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట



మానవ అక్రమ రవాణాపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని వర్ధన్నపేట సెర్ప్ ఏపీఎం వీర్ల వేణు, ట్రైనర్ రాయపర్తి ఏపీఎం కిరణ్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బృందావన మండల సమైఖ్య కార్యాలయంలో ప్రతినిధులకు, వీవోఏ లకు (హ్యూమన్ ట్రాఫికింగ్) మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసమావేశానికి రాయపర్తి ఏపీఎం కిరణ్, వర్ధన్నపేట ఏపీఎం వేణులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొంతమంది మోసపూరితమైన వ్యక్తులు మాయ మాటలతో అమాయకులను టార్గెట్ చేసి, బాండెడ్ లేబర్‌గా, సెక్స్ వర్కర్లుగా మార్చుతున్నారాన్నారు. అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మానవ అక్రమ రవాణా నిర్మూలించుటకు మహిళలందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మండల సమైఖ్య ప్రతినిధులు అరుణ పల్లవి సునీత, రజిత, సీసీలు గోలి కొమురయ్య, రమేష్, వివిధ గ్రామాల వీవోల ప్రతినిధులు కట్ట రజిత, శ్వేత, నజీమా, అనిత సరిత, మౌనిక, పద్మ మంజుల, శోభ వీవోఏలు హైమా, పద్మ, రమ, కవిత, కత్తి స్రవంతి, శోభ, సుభద్ర ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డీఎఫ్ పాఠశాలలో సాంప్రదాయ సంబరాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణి కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రాచకొండ అశోక చారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కారుపోతుల శ్రీనివాస్, అసిస్టెంట్ హెచ్ఎం గంజి మహేందర్, కో-ఆర్డినేటర్‌లు ఆర్.అనిల్, ఏ.సంతోష్ కుమార్, జి.రమేష్ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, పురోహితులు దామోదర చారి పాల్గొని విద్యార్థులందరికి ఆశీస్సులు, అభినందనలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

రెండు రోజుల క్రితం రఘునాథపల్లి మండలం కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్ (54) అప్పులబాధతో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మృతుని కుటుంబాన్ని వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ కన్నా పరామర్శించారు. చికిత్స పొందుతూ యశోద ఆస్పత్రిలో మృతి చెందగా స్వగ్రామం రఘునాథపల్లి స్వగృహంలో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈపరామర్శలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ పలువురు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి

- విద్యుత్ సీఈ రాజీవ్ చౌహాన్

నవతెలంగాణ-పెద్దవంగర:



వేసవి దృష్ట్యా నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాకు కృషి చేస్తామని విద్యుత్ సీఈ రాజీవ్ చౌహాన్, మహబూబాబాద్ ఏస్ఈ నరేష్‌లు అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి సబ్ స్టేషన్ జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. మండలంలో రూ.40 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన 4 బ్రేకంల్ ను తొర్రూర్ డీఈఈ మధుసూదన్‌తో కలిసి వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పోచంపల్లిలో రెండు బ్రేకర్స్, వడ్డెకొత్తపల్లి, బొమ్మకల్ సబ్ స్టేషన్‌లో నూతనంగా నాలుగు బ్రేకర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా అధిక లోడ్‌ను అధిగమించుటకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. రూ.6 లక్షలతో వోల్టేజ్ తగ్గించుటకు 11 కేవీలైన్‌లో కెపాసిటర్ బ్యాంకులు మూడు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులందరూ తమ మోటార్లకు 2 కేవర్ కెపాసిటర్లు బిగించుకోవడం ద్వారా ట్రాన్స్‌ఫార్మర్‌పై భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం సిబ్బందికి విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించి, టూల్ కిట్ అందజేశారు. ఈకార్యక్రమంలో ఏడీ చలపతిరావు, ఏఈ రమేష్ బాబు, సబ్ ఇంజనీర్ నీహల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆపరేటర్ యాకస్వామి మృతి


నవతెలంగాణ-గూడూరు/తొర్రూర్‌రూరల్:



మండలంలోని భూపతిపేట సబ్‌స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న తండా యాకస్వామి బొద్దుగొండ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం పోలపల్లి గ్రామానికి చెందిన తండా ఏకాస్వామి మండలంలోని భూపతి పేట గ్రామంలో కరెంట్ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తుంటాడు. సోమవారం రాత్రి ఓ శుభకార్యం నిమిత్తం ద్విచక్ర వాహనంపై మహబూబాబాద్‌కు వెళుతున్న క్రమంలో బొద్దుగొండ గండి తండా జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మతుడు యాకస్వామి మండల కేంద్రంలో కుటుంబంతో ఉంటున్నారు. యాకస్వామి మృతితో గూడూరులో, స్వగ్రామమైన దంతాలపల్లి మండలం పోల్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య సంధ్య ఒక కుమారుడు, కుమార్తెలు ఉన్నారు

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా రమేష్ కుమార్ ఎంపిక

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వీరారం పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న భూక్య రమేష్ కుమార్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. జూన్ 2024 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించారు. రమేష్ కుమార్ స్వగ్రామం ఇదే మండలంలోని సోమల తండా గ్రామపంచాయతీ కాగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఎంపికైన రమేష్ కుమార్‌ను తోటి ఉద్యోగులు, మిత్రులు, గ్రామస్తులు అభినందిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా బ్రహ్మాచారి ఎంపిక

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అబ్బనపూరి బ్రహ్మాచారి రాష్ట్రస్థాయిలో 54 ర్యాంక్ సాధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం సాధించాడు జోనల్ పరిధిలో ఏడవ ర్యాంకు సాధించి ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలో పలువురు బ్రహ్మాచారిని అభినందించారు.

మహా అన్నప్రసాద వితరణకు బియ్యం అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లిలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల కార్యక్రమాలలో భాగంగా వచ్చిన భక్తులకు మహా ప్రసాద వితరణ కోసం దాతలు ముందుకువచ్చి బియ్యం అందజేశారు. గోపనపల్లి కి చెందిన వర్కాల శివకుమార్ 4 క్వింటాళ్లు, సంగెం మండలం లోని ఊకల్‌కు చెందిన నార్లపురం జయ్యమ్మ 50 కేజీలు, మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మేకిరి రాజు 50 కేజీలు, గోపనపల్లికి చెందిన కారింగుల రాజు 50 కేజీలు, అదే గ్రామానికి చెందిన బెల్లం కుమారస్వామి 3 క్వింటాళ్లు, అదే గ్రామానికి చెందిన కంబోజు సమ్మయ్య 50 కేజీలు, అదే గ్రామానికి చెందిన సంగ దేవేందర్ 2 బాక్సుల కూరగాయలు, శెట్టి రవి 50 కేజీలు, వర్కాల శివకుమార్ 4 క్వింటాళు ,,పెదగాని సంపత్ 50 కేజీలు, వడ్ల కొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆమడ గాని రాజు యాదవ్ 1 క్వింటా బియ్యాన్ని అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు. ఈ ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



స్నేహితునికి పూర్వ విద్యార్థుల చేయూత

- రూ.68 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గూడూరు

అనాధ మిత్రునికి అండగా పూర్వ విద్యార్థులు తమకు తోచినంత సాయం ఆర్థిక సాయం అందజేశారు. తమ బాల్యమిత్రుడు గూడూరు మండల కేంద్రానికి చెందిన నల్లగొండ అనిల్ అనాధ. నిరుపేద కావడంతో 2003-2004 సంవత్సరం పూర్వ విద్యార్థులు గురువులు కలిసి రూ.68వేలను సమకూర్చి. అనిల్ వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి అందజేశారు. ఈకార్యక్రమంలో చీర కుమార్, బల్సుకూరి సంపత్, తేజావత్ కోట్య, రజిత మేడమ్, తేజావత్ చందర్, కుంచపు సాంబయ్య, చేలుపూరి రాజు, హుస్సేన్, భూక్యా దేవ, బొజ్జ నాయక్, గుగులోతు సుందర్, బలసకూరి రాజు, శేషనాల అశోక్, గౌస్, దయ్యాల కుమార్, అజ్మీర ఈశ్వర్, పెసరి సునీల్, మొదలగు మిత్రులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- రిలే నిరవధిక దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ



తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరవధిక దీక్షలను ఆ సంఘం సీనియర్ నాయకులు మంద వెంకన్న పూలమాల వేసి ప్రారంభించారు. ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇరుగు రవి మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరిపెడ పట్టణ అధ్యక్షులు బాషిపంగు వీరబాబు, మరిపెడ మండల అధ్యక్షుడు ఐనాల వెంకన్న, సంఘం నాయకులు ఎడెల్లి వెంకన్న, రంగన్న, తప్పెట్ల వెంకన్న, భాషిపంగు నాగరాజు, తప్పెట్ల సైదులు, మంద వెంకన్న, సీత వెంకన్న, వంగూరి బాబు, బాషిపంగు వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్ అందజేత

నవతెలంగాణ-తొర్రూర్(దంతాలపల్లి)



దంతాలపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ కుమ్మరి కుంట్ల పాఠశాలలో పదవ తరగతి గదిలో ఫ్యాను లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కుమ్మరి కుంట్ల వాస్తవ్యులు ఊడుగుల శ్రీకాంత్ సోమవారం క్రాం ప్టన్ ఫ్యాన్ పాఠశాలకు డొనేట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ద్యార్థులు శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు కళ్ళద్దాల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆర్‌బీఎస్‌కే ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు ఫిబ్రవరి 17వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ నందు నిపుణులైన కంటి వైద్యులచే విద్యార్థులకు కంటి చూపు పరీక్షలను నిర్వహించగా సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హై స్కూల్‌లో జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్ చేతుల మీదుగా ఏడుగురు విద్యార్థులకు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నరసయ్య, నోడల్ అధికారి డాక్టర్ కుమార్, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్య లత, ఫార్మసిస్ట్ శ్రీలక్ష్మి, ఏఎన్ఎం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సోమవారం తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా యూఎస్ఏ వారి సహకారంతో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 71 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన కంబాలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి జిల్లాలో అనేక ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులను వివిధ రకాల పోటీ పరీక్షలకు అవసరమయ్యే స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ మెటీరియల్, టై బెల్టులు అదేవిధంగా ఇప్పుడు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీలో భాగంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు,పెన్సిల్స్, షార్ప్‌నర్స్,స్కేల్స్ అందించి విద్యార్థులకు నూతనోత్సాహాన్ని ఇచ్చి ప్రోత్సహిస్తున్న సంస్థను అభినందించారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, సంస్థ సభ్యులు నెలకుర్తి ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సోహెన్ బి.ఉప్పలయ్య, కె.శ్రీనివాసరావు, తిరుపతి, శోభారాణి, సతీష్‌కుమార్, సోమేశ్వర్, యూన్సీ కృష్ణమూర్తి, మల్లారెడ్డి వెంకటేశ్వర్లు వీరభద్రం, యుంగేందర్, కవిత విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-బయ్యారం:

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై తిరుపతి తెలిపిన వివరాలు ప్రకారం మండల కేంద్రంలోని కాకతీయనగర్‌కు చెందిన అజ్మీర సాయి మహేష్(19) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో ఇంటర్ ఫస్టియర్ ఫిజియోథెరపీ చదువుకుంటూ హోలీ పండుగ సందర్భంగా సెలవులకు ఇంటికి వచ్చి తిరిగి కాలేజీకు వెళ్లడం ఇష్టం లేక ఇంట్లో ఎవరు లేని సమయం చూసి స్లాబ్‌కు ఉన్న ఇనుప హుక్కుకు చున్నీతో ఉరేసుకొని చనిపోయాడని మృతుని తండ్రి అజ్మీర అనంత రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.